# విశాల భారతి

21-01-2026

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 20


## కేటీఆర్‌కు లొట్టపీసు ఒక్కటే తెలుసు




- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెను దుమారాన్ని రేపుతోంది
- కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు ఫైర్ అయ్యారు
- అసలు విషయం తెలియక మాట్లాడుతున్నారని అన్నారు
- ఈ కేసు తీవ్రత కేటీఆర్‌కు అర్థం కావడం లేదనియ మండిపడ్డారు
- ట్యాపింగ్ ఎంత పెద్ద నేరమో కేటీఆర్ తెలుసుకోవాలన్నారు
- కేటీఆర్ విమర్శలు ఆపి, వాస్తవాలను గ్రహించాలని కోరారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెను దుమారాన్ని రేపుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఒక రేంజ్‌లో ఫైర్ అయ్యారు. కామారెడ్డి వేదికగా మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేసిన ఆయన, కేటీఆర్‌కు అసలు విషయం తెలియక మాట్లాడుతున్నారా లేక తెలిసి కూడా తప్పుదోవ పట్టిస్తున్నారా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఈ కేసు తీవ్రత కేటీఆర్‌కు అర్థం కావడం లేదని, చట్టాల గురించి కాస్త అవగాహన పెంచుకుంటే మంచిదని గట్టిగా చురకలంటించారు.

మిగతా 3లో..

## ఈ చిల్లర పాలిటిక్స్ మానుకో!

తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ ప్రకంపనలు

హరీశ్‌రావు సిట్ విచారణ అంశం సంచలనంగా మారింది

తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు

సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా విమర్శలు గుప్పించారు

కక్ష సాధింపు చర్యలు మొదలయ్యాయని ఆరోపించారు

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సవాల్ విసిరారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ ప్రకంపనలు కొనసాగుతుండగానే, మాజీ మంత్రి హరీశ్‌రావు సిట్ విచారణ అంశం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. విచారణ ముగిసిన వెంటనే తెలంగాణ భవన్‌లో మీడియా ముందుకు వచ్చిన హరీశ్‌రావు, అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఆయన చేసిన విమర్శలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తనను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ కుట్రలు చేస్తున్నారని, ప్రభుత్వం ఎన్ని వేధింపులకు గురిచేసినా భయపడే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ఎండగడుతున్నందుకే తనపై కక్ష సాధింపు చర్యలు మొదలయ్యాయని హరీశ్‌రావు ఆరోపించారు. సీఎం బావమరిదికి సంబంధించిన వేల కోట్ల రూపాయల కుంభకోణాన్ని తాను బయట పెట్టడం వల్లే, ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోందని ఆయన పేర్కొన్నారు. ఆ స్కామ్ నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకే తనను విచారణ పేరుతో వేధిస్తున్నారని ఆయన విశ్లేషించారు. నిజంగా ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే తన ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన సవాల్ విసిరారు.

బొగ్గు కుంభకోణం విషయంలో రేవంత్ రెడ్డి నిజాయతీ నిరూపించుకోవాల్సిన సమయం వచ్చిందని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరిపితే, తాము అన్ని ఆధారాలను సమర్పించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. మంత్రుల మధ్య వాటాల పంపకాల్లో గొడవలు జరిగి, అవి రోడ్డు మీదకు వస్తున్నాయని, ఆ బాగోతాలను కప్పిపుచ్చుకోవడానికే విపక్ష నేతలను టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.

మిగతా 2లో..

## ఖజానాకు 'కత్తెర'.. సలహాదారుల జాతర!

ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారుల నియామకం హాట్ టాపిక్

భారీ సంఖ్యలో సలహాదారులను ప్రభుత్వం నియమిస్తోంది

రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని సీఎం చెబుతున్నారు

మాజీ సీఎం కేసీఆర్ సలహాదారుల సంస్కృతిని ప్రారంభించారు

ప్రజల్లో ప్రజాధనం నీళ్ల ప్రాయంగా ఖర్చవుతోందనే ఆవేదన

గతంలోసలహాదారుల నియామకాన్ని తప్పుబట్టిన రేవంత్ రెడ్డి

**తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం 'ప్రభుత్వ సలహాదారుల' నియామకం ఒక హాట్ టాపిక్ కావడమే కాకుండా, తీవ్రమైన చర్చకు దారితీస్తోంది. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ప్రతి రూపాయి పొదుపు చేయాలని సాక్షాత్తూ ముఖ్యమంత్రే చెబుతున్నప్పటికీ, మరోవైపు భారీ సంఖ్యలో సలహాదారులను నియమించుకోవడం వైరుధ్యంగా కనిపిస్తోంది. గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన ఈ 'సలహాదారుల సంస్కృతి', ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే స్థాయిలో కొనసాగుతుండడం విమర్శలకు తావిస్తోంది. ప్రజాధనం నీళ్ల ప్రాయంగా ఖర్చవుతోందనే ఆవేదన సామాన్యుల నుంచి వినిపిస్తోంది.**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర చరిత్రను ఒక్కసారి గమనిస్తే, కేసీఆర్ తన పాలనలో తొలుత పార్లమెంటరీ సెక్రెటరీలను నియమించి కొత్త సంప్రదాయానికి తెరలేపారు. అయితే రాజ్యాంగ విరుద్ధమని భావించిన హైకోర్టు ఆ నియామకాలను రద్దు చేయడంతో, ప్రభుత్వం తెలివిగా సలహాదారుల వ్యవస్థను తెరపైకి తెచ్చింది. వీరందరికీ కేబినెట్ హోదా కల్పించడం ద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 (1ఏ) స్ఫూర్తిని దెబ్బతీశారనే ఆరోపణలు ఉన్నాయి. రాజ్యాంగం ప్రకారం తెలంగాణలో 18 మందికి మించి మంత్రులు ఉండకూడదు, కానీ ఆ కోటాను మించి రాజకీయ సంతృప్తి కోసం ఈ సలహాదారుల పోస్టులను సృష్టించడం గమనార్హం. ప్రస్తుతం అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో విపక్ష నేతగా ఉన్నప్పుడు సలహాదారుల నియామకాన్ని తప్పుబట్టిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు తన హయాంలోనూ భారీగా నియామకాలు చేపట్టడం చర్చనీయాంశమైంది. ఎన్నికల్లో టిక్కెట్లు దక్కని వారికి లేదా కేబినెట్‌లో చోటు లభించని కీలక నేతలకు 'రాజకీయ పునరావాసం' కల్పించే వేదికగా ఈ వ్యవస్థ మారిపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా సేవ కంటే రాజకీయ సమీకరణాలకే ప్రాధాన్యత ఇస్తున్నారనే భావన ప్రజల్లో బలంగా వ్యక్తమవుతోంది. ఆర్థికంగా చూస్తే ఒక్కో సలహాదారుడి నిర్వహణ ప్రభుత్వానికి భారంగా మారుతోంది. సలహాదారుల వేతనాలు, అలవెన్సులు, వ్యక్తిగత సిబ్బంది, ఆఫీస్ మెయింటెనెన్స్ మరియు కాన్వాయ్ ఖర్చులన్నీ కలిపి నెలకు సుమారు 25 లక్షల రూపాయల వరకు వ్యయం అవుతున్నట్లు అంచనా. రాష్ట్రం వేల కోట్ల రూపాయల అప్పుల్లో ఉన్న తరుణంలో, కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంత భారీ మొత్తంలో ప్రజాధనాన్ని వెచ్చించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అప్పుల కోసం బాండ్లు విక్రయిస్తున్న ప్రభుత్వం, విలాసవంతమైన నియామకాలపై మాత్రం నియంత్రణ పాటించడం లేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కే కేశవ రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, పీ సుదర్శన్ రెడ్డి వంటి సీనియర్ నేతలు సలహాదారులుగా ఉండగా, వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, మల్లు రవి వంటి వారికి కీలక బాధ్యతలు అప్పగించారు. వీరికి కేబినెట్ హోదా కల్పించడం ద్వారా మంత్రులకు లభించే అన్ని ప్రోటోకాల్ సౌకర్యాలు అందుతున్నాయి. రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు ఆదిత్యనాథ్ దాస్ వంటి వారిని కూడా కీలక శాఖల సలహాదారులుగా నియమించడంతో, సచివాలయంలో అధికారుల కంటే సలహాదారుల పెత్తనమే ఎక్కువగా ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

మిగతా 2లో..

## ట్యాపింగ్ కేసు లొట్టపీసు కేసు

- కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాటల యుద్ధం ప్రకటించారు
- తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు
- సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులో జరిగిన వ్యవహారాలు




## సింగరేణిని వాడుకుంటున్నారు



- రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశం
- బీఆర్ఎస్ పార్టీపై సంచలన ఆరోపణలు చేశారు
- సింగరేణి సంస్థను తన సొంత జాగీరులా వాడుకుందన్నారు
- కాంగ్రెస్ కూడా అదే అడుగుజాడల్లో నడుస్తుందని వెల్లడించారు
- సింగరేణిలో సాగుతున్న దోపిడీ ఆగలేదని ఆయన ఎద్దేవా చేశారు
- సిబిఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు తాజాగా ఢిల్లీ వేదికగా నిర్వహించిన మీడియా సమావేశం తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించింది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన సింగరేణి సంస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన సొంత జాగీరులా వాడుకుందని ఆయన నిప్పులు చెరిగారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే అడుగుజాడల్లో నడుస్తూ సింగరేణిని రాజకీయ అవసరాలకు వాడుకుంటోందని ఆయన ఆరోపించారు. కేవలం అధికారం మారింది తప్ప, సింగరేణిలో సాగుతున్న దోపిడీ పర్వం మాత్రం ఆగలేదని ఆయన ఎద్దేవా చేశారు. సింగరేణి సంస్థలో గత పదేళ్ల కాలంలో జరిగిన ప్రతి అంగుళం వ్యవహారంపై సిబిఐ లేదా సిట్ చేత సమగ్ర విచారణ

మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

- స్థానిక సంస్థల సమరం మరో అంకానికి చేరుకుంది
- మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- ఎన్నికల సంఘం తన కసరత్తును ముమ్మరం చేసింది
- పట్టణ ప్రాంతాల్లో ఎన్నికల నగారా మోగించేందుకు సిద్ధమైంది
- జనవరి 24 లేదా 27వ తేదీల్లో అధికారిక నోటిఫికేషన్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎన్నికల ఏర్పాట్లపై పక్కా ప్రణాళిక




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో స్థానిక సంస్థల సమరం మరో అంకానికి చేరుకుంది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, ఎన్నికల సంఘం తన కసరత్తును ముమ్మరం చేసింది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసిన ఊపులో ఉన్న యంత్రాంగం, ఇప్పుడు పట్టణ ప్రాంతాల్లో ఎన్నికల నగారా మోగించేందుకు సిద్ధమైంది. ముఖ్యంగా జనవరి 24 లేదా 27వ తేదీల్లో అధికారిక నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుండటంతో అటు అధికారులు, ఇటు రాజకీయ పార్టీలు అలర్ట్ అయ్యాయి. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఎన్నికల ఏర్పాట్లపై పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. జిల్లాల వారీగా క్షేత్రస్థాయి పరిస్థితిని అంచనా వేసేందుకు కలెక్టర్లతో వరుసగా వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల అధికారులతో సమీక్ష పూర్తి చేసిన ఎస్ఈసీ, జనవరి 21 నుంచి 23 మధ్య మిగిలిన జిల్లాల కలెక్టర్లతో చర్చలు జరపనున్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, ఓటరు జాబితా పంపిణీ వంటి కీలక అంశాలపై ఈ సమావేశాల్లో తుది నిర్ణయం తీసుకోనున్నారు.

మిగతా 3లో..

## 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో యూఏఈ పెట్టుబడులు

దావోస్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం

ఏఐ,సైబర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్ రంగాల్లో ఇజ్రాయెల్ మద్దతు

ఇజ్రాయెల్ స్టార్టప్‌లతో తెలంగాణలో పైలట్ ప్రోగ్రామ్స్

తెలంగాణ రైజింగ్ బృందాన్ని కలిసిన యూఏఈ మంత్రి

ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లడానికి టాస్క్‌ఫోర్స్

తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాన్ని వివరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణను ప్రపంచ పటంలో సరికొత్త శక్తిగా నిలబెట్టే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేస్తున్న అడుగులు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ రాష్ట్రం మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ' నిర్మాణంలో భాగస్వాములు కావడానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ముందుకు రావడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ మేరకు యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్ బిన్ తౌక్ అల్ మర్రీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందంతో ప్రత్యేకంగా సమావేశమై తమ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ చర్చల సారాంశం

మిగతా 2లో..

## ఇకపై నితిన్ నబినే నా బాస్

- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్
- పార్టీ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా గుర్తింపు
- నూతన అధ్యక్షుడిని అభినందించిన మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్
- వికసిత భారత్ లక్ష్య సాధనలో నబిన్ నాయకత్వం కీలకమన్న ప్రధాని
- 45 ఏళ్ల నబిన్‌కు పగ్గాలు అప్పగించడంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి



**విశాలభారతి, నేషనల్:**

బీజేపీ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. 46 ఏళ్ల యువ నేత నితిన్ నబిన్ పార్టీ పగ్గాలను చేపట్టడం ఇప్పుడు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. అత్యంత పిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఆయన రికార్డు సృష్టించారు. ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయం మంగళవారం నాడు సందడిగా మారింది. కేవలం ఒక్కరే నామినేషన్ వేయడంతో, ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆయనను ఎన్నుకోవడం పార్టీలో ఆయనకున్న పట్టును చూపిస్తోంది.

మిగతా 2లో..

# ఇకపై నితిన్ నబినే నా బాస్

**మొదటిపేజీ తరువాయి**

ఈ వేడుకలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తెగ వైరల్ అవుతున్నాయి. నితిన్ నబిన్ ఇకపై పార్టీ వ్యవహారాల్లో తన బాస్ అని, తాను మాత్రం కేవలం ఒక సాధారణ కార్యకర్తను మాత్రమేనని మోదీ చెప్పడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రధాని స్థాయి వ్యక్తి ఒక యువ నాయకుడి పట్ల ఇంత గౌరవం చూపడం మోదీ మార్క్ పాలిటిక్స్ కి నిదర్శనం. పార్టీ క్రమశిక్షణ, సిద్ధాంతాల ముందు పదవులు చిన్నవని ఆయన మరోసారి నిరూపించారు.

'సంఘటన్ పర్వ్' పేరుతో జరిగిన ఈ కార్యక్రమంలో అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ వంటి హేమాహేమీలు పాల్గొన్నారు. నితిన్ నబిన్ ఎన్నికను అధికారికంగా ప్రకటిస్తున్నప్పుడు అక్కడ ఒక రకమైన జోష్ కనిపించింది. సీనియర్ నాయకులందరూ కలిసి కొత్త అధ్యక్షుడిని సత్కరించారు. ఈ దృశ్యం పార్టీలో తరాల మార్పు ఎంత స్మూత్ గా జరుగుతుందో చెప్పకనే చెబుతోంది. యువతకు పెద్దపీట వేయడంలో బీజేపీ ఎప్పుడూ ముందుంటుందని ఈ సంఘటనతో అర్థమవుతోంది. ప్రధాని మోదీ తన ప్రసంగంలో పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం గురించి కీలక విషయాలు పంచుకున్నారు. ఎంత పెద్ద పదవిలో ఉన్నా, ఎంత అనుభవం గడించినా పార్టీ మూలాలను మర్చిపోకూడదని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధంగా జరిగిన ఈ ఎన్నికలు పార్టీ బలాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆయన అన్నారు. వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ తరుణంలో యువ నాయకత్వం అవసరమని మోదీ బలంగా నమ్ముతున్నట్లు కనిపిస్తోంది.



వచ్చే పాతికేళ్లు దేశానికి చాలా కీలకమని, అందుకే ఈ బాధ్యతను ఒక మిలీనియల్ కి అప్పగించామని మోదీ వివరించారు. నితిన్ నబిన్ జనరేషన్ వై కి చెందిన వ్యక్తి కావడంతో, ఆయనకు నేటి తరం ఆలోచనలపై పూర్తి అవగాహన ఉంటుందని పార్టీ భావిస్తోంది. యువ శక్తితో పాటు నితిన్ కి ఉన్న సంస్థాగత అనుభవం పార్టీని మరింత పటిష్టం చేస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఆధునిక ఆలోచనలు, సంప్రదాయ విలువల కలయికగా ఆయన నాయకత్వాన్ని అభివర్ణించారు. గతంలో అటల్ బిహారీ వాజపేయి, ఎల్‌కే అద్వానీ వంటి దిగ్గజాలు నడిపిన ఈ పార్టీని ఇప్పుడు ఒక యువకుడు లీడ్ చేయడం విశేషం. జేపీ నడ్డా హయాంలో జరిగిన అభివృద్ధిని కూడా మోదీ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నాయకత్వ బాధ్యతలు మారినా, పార్టీ అనుసరించే సిద్ధాంతాలు మాత్రం ఎప్పటికీ మారబోవని ఆయన స్పష్టం చేశారు. ఈ స్పష్టతే బీజేపీని మిగతా పార్టీల కంటే భిన్నంగా నిలబెడుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా నితిన్ నబిన్ గురించి గొప్పగా మాట్లాడారు. క్షేత్రస్థాయి నుంచి కష్టపడి పైకి వచ్చిన ఒక సామాన్య కార్యకర్తకు ఇంత పెద్ద పదవి దక్కడం చరిత్రాత్మకమని ఆయన కొనియాడారు. కేవలం వారసత్వ రాజకీయాలకు తావు లేకుండా, ప్రతిభ ఉన్న వారికే ఇక్కడ గుర్తింపు లభిస్తుందని నడ్డా పేర్కొన్నారు. ప్రధాని మోదీ అందించిన మార్గనిర్దేశం వల్లే పార్టీ ఈ స్థాయికి చేరుకుందని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నితిన్ నబిన్ ఎన్నిక వెనుక చాలా పెద్ద కసరత్తే జరిగింది. జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఎక్కడా విభేదాలు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక జరగడం పార్టీలో ఉన్న ఐక్యతను చాటిచెబుతోంది. యువతను ఆకర్షించడంలో నితిన్ నబిన్ కీలకంగా మారుతారని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. సోషల్ మీడియాలో కూడా ఈ యువ అధ్యక్షుడి గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ప్రస్తుత రాజకీయాల్లో యువత పాత్ర పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మోదీ చెప్పినట్లుగా 2047 నాటికి భారత్ ను అగ్రరాజ్యంగా మార్చాలంటే యువ నాయకత్వం దూకుడుగా పనిచేయాలి. నితిన్ నబిన్ ఆ అంచనాలను అందుకుంటారా లేదా అనేది వేచి చూడాలి. ఏదేమైనా ఒక సామాన్య కార్యకర్త దేశంలోనే అతిపెద్ద పార్టీకి బాస్ కావడం అనేది స్ఫూర్తిదాయకమైన విషయం. ఈ మార్పు కేవలం పార్టీకే కాకుండా దేశ రాజకీయాలకే కొత్త దిశను చూపిస్తోంది. మొత్తానికి బీజేపీలో నితిన్ నబిన్ శకం మొదలైంది. ఆయన బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజే ప్రధాని నుంచి ప్రశంసలు అందుకోవడం విశేషం. "బాస్" గా ఆయన పార్టీని ఎలా నడిపిస్తారు, మోదీ మార్గదర్శకత్వంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడానికి, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడానికి ఈ మార్పు ఒక పెద్ద బూస్ట్ లా పనిచేస్తుందని ఖచ్చితంగా చెప్పవచ్చు.

## ఖజానాకు 'కత్తెర'.. సలహాదారుల 'జాతర'!

**మొదటిపేజీ తరువాయి**



కేసీఆర్ హయాంలోనూ ఇదే పరిస్థితి ఉండేది. రాజీవ్ శర్మ, సోమేష్ కుమార్, అనురాగ్ శర్మ వంటి రిటైర్డ్ అధికారులకు పదవి ముగిసిన మరుసటి రోజే సలహాదారుల పదవులు కట్టబెట్టారు. అప్పట్లో రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నియామకాలను కోర్టులో సవాల్ చేశారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. నాడు తప్పు అన్నవారే నేడు అదే పని చేస్తుండడం రాజకీయ వర్గాల్లో విస్మయం కలిగిస్తోంది. ఒక రకంగా ఇది పాత సీసాలో కొత్త మద్యం లాగా, కేవలం పాలకులు మారారు తప్ప విధానాలు మారలేదని స్పష్టమవుతోంది. ముఖ్యంగా తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవి, పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ వంటి పదవులకు కూడా కేబినెట్ ర్యాంక్ ఇవ్వడం ద్వారా రాష్ట్ర ఖజానాపై అదనపు భారం పడుతోంది. ఒక్కొక్కరికి కేటాయించే వాహనాలు, సిబ్బంది, సెక్యూరిటీ కోసం భారీగా నిధులు ఖర్చు చేస్తున్నారు. పేద ప్రజల సంక్షేమ పథకాలకు నిధుల కొరత ఉందని చెబుతున్న ప్రభుత్వం, రాజకీయ నేతల విలాసాల కోసం మాత్రం వెనకాడడం లేదని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఈ నియామకాలపై కోర్టుల్లో పిటిషన్లు దాఖలవుతున్నా ప్రభుత్వాల తీరులో మార్పు రావడం లేదు. నిజానికి సలహాదారుల అవసరం కేవలం పాలనాపరమైన మెరుగుదల కోసం ఉండాలి. కానీ ఇక్కడ జరుగుతున్నది మాత్రం కేవలం రాజకీయ సమీకరణాలను చక్కదిద్దడమే. నిష్ణాతులైన నిపుణులను సలహాదారులుగా తీసుకుంటే పాలనలో నాణ్యత పెరుగుతుంది, కానీ కేవలం పార్టీ ప్రయోజనాల కోసం పదవులు ఇచ్చుకుంటూ పోతే అది ప్రజలపై భారంగా మారుతుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పొదుపు చర్యలు పాటించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అదనపు హోదాల వల్ల వచ్చే గౌరవం కంటే, ప్రజల సొమ్మును కాపాడడం వల్ల వచ్చే గుర్తింపు గొప్పదని గమనించాలి. గతంలో సలహాదారుల వ్యవస్థను వ్యతిరేకించి ప్రజా పోరాటాలు చేసిన నాయకులు, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక తమ అనుచరులకు అదే తరహాలో పదవులు కట్టబెట్టడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సమాధానం చెప్పాల్సిన సమయం వస్తుందని పౌర సమాజం హెచ్చరిస్తోంది. కేవలం కొందరి రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టడం సరికాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర సర్కార్ ఇప్పటికైనా ఆడంబరాలకు పోకుండా క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. చివరగా, సలహాదారుల వ్యవస్థపై వస్తున్న విమర్శలను ప్రభుత్వం కేవలం రాజకీయ దాడిగా చూడకూడదు. ఇది ప్రజాధనానికి సంబంధించిన అంశం కాబట్టి, పారదర్శకత పాటించాలి. అనవసర నియామకాలను తగ్గించుకుని, ఆర్థిక క్రమశిక్షణను అమలు చేస్తేనే రాష్ట్రం సంక్షోభం నుంచి బయటపడుతుంది. పాలకులు మారినప్పుడల్లా పద్ధతులు మారని పక్షంలో, తెలంగాణ అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితం అయ్యే ప్రమాదం ఉంది.

## విద్యానికేతన్ పాఠశాలలో రహదారి భద్రత పై పెయింటింగ్ పోటీ

**కామారెడ్డి, విశాలభారతి** : జాతీయ రహదారి భద్రత మహోత్సవలను పురస్కరించుకొని ఈ పోటీలలో పలు విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ చిత్రాల ద్వారా రహదారి భద్రత పై అవగాహనను ప్రతిబింబించారు. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్లు స్నిగ్ధ, శ్రవణ్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎవరు తక్కువ కాకుండా అద్భుతంగా చిత్రాలు గీయడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు రూపొందించిన ఉత్తమ చిత్రాలను జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ప్రజల దర్శనార్థం ప్రదర్శనకు ఉంచనున్నట్లు తెలిపారు. అలాగే, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రహదారి భద్రత మహోత్సవలను ముగింపు రోజున ఉన్నతాధికారుల చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచిన విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యానికి రవాణా శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం: మంత్రి సీతక్క



**కామారెడ్డి , విశాలభారతి :** ప్రతి ఒక్క మనిషికి సెల్‌ఫోన్ ఒక సౌకర్యం మాత్రమేనని, హెల్మెట్ మాత్రం అత్యవసరమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 300 కిలోల స్క్రాప్తో ప్రత్యేకంగా తయారు చేసిన హెల్మెట్ నమూనాను మంగళవారం మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ సురేష్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆవిష్కరించారు. అనంతరం పలువురికి హెల్మెట్లు అందజేశారు. వాహనం నడపడంలో జాగ్రత్త అవసరం.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మనిషి జీవితం వేగంగా వెళ్తుందని, అదే వేగాన్ని వాహనం నడపడంలో కూడా చూపిస్తున్నామన్నారు. ఆ సమయంలో హెల్మెట్ లేక అనేక ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని తెలిపారు. బతికుంటేనే ఏదైనా చేస్తామని, ప్రతిరోజు రూ.వేలల్లో ఖర్చు చేస్తామని, హెల్మెట్ కోసం మాత్రం ఖర్చు చేయడం లేదన్నారు. ప్రతిఒక్కరి జీవితంలో హెల్మెట్ అనేది నిత్యవసరంగా మారిందన్నారు. అతివేగం ప్రమాదకరమని, ఏ రూపంలో మృత్యువు వస్తుందో తెలియదని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర, కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో యూఏఈ పెట్టుబడులు

**మొదటిపేజీ తరువాయి**

ప్రకారం తెలంగాణ అభివృద్ధిలో యూఏఈ కీలక పాత్ర పోషించనుంది. కేవలం పెట్టుబడులు పెట్టడమే కాకుండా ఈ మెగా ప్రాజెక్టును వేగంగా పట్టాలెక్కించడానికి రెండు ప్రభుత్వాల ఉన్నతాధికారులతో కూడిన ఒక ఉమ్మడి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి మర్రీ సూచించడం విశేషం. దీనివల్ల నిర్ణయాల ప్రక్రియలో జాప్యం లేకుండా పనులు శరవేగంగా జరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం చూపుతున్న ఉత్సాహం, భవిష్యత్తు ప్రణాళికలు తమను ఎంతో ఆకట్టుకున్నాయని, అందుకే ఈ అంతర్జాతీయ స్థాయి నగర నిర్మాణంలో తోడుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ప్రపంచ వేదికపై ఆవిష్కరించారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నది తమ ప్రభుత్వ సంకల్పమని ఆయన వివరించారు. ఈ మహా యజ్ఞంలో భారత్ ఫ్యూచర్ సిటీ ఒక మైలురాయిగా నిలవబోతోందని, ఇది కేవలం ఒక నగరం మాత్రమే కాదని, భావి తరాల అభివృద్ధికి ఇదొక చిరునామా అని ఆయన ఉద్ఘాటించారు. ఈ దార్శనికత యూఏఈ ప్రతినిధులను ఎంతగానో ఆకట్టుకుంది, తద్వారా వారు తెలంగాణతో కలిసి పనిచేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

దాదాపు 30,000 ఎకరాల భారీ విస్తీర్ణంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారత్ ఫ్యూచర్ సిటీకి ఒక ప్రత్యేకత ఉంది. ఇది దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా చరిత్ర సృష్టించబోతోంది. పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఈ నగరాన్ని తీర్చిదిద్దుతున్నారు.




కాలుష్య రహిత వాతావరణం, అత్యాధునిక మౌలిక సదుపాయాలతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ, టెక్ దిగ్గజాలను ఈ నగరం ఆకర్షించనుంది. పర్యావరణ హితమైన అభివృద్ధికి పెద్దపీట వేయడం వల్ల ఈ ప్రాజెక్టుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. నగరంలో కేవలం భవనాలు మాత్రమే కాకుండా, వివిధ రంగాలకు కేటాయించిన ప్రత్యేక జోన్లు దీని ప్రత్యేకతను చాటుతున్నాయి. ఉన్నత విద్య కోసం ప్రత్యేక ఎడ్యుకేషన్ జోన్, అత్యాధునిక వైద్య సదుపాయాల కోసం హెల్త్ కేర్ హబ్, మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం ఏఐ జోన్‌లను ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు భారీ పరిశ్రమలు, విలాసవంతమైన నివాస సముదాయాలు ,నోద రంగాల కోసం విభిన్నమైన జోన్లను ప్లాన్ చేశారు. దీని వల్ల నివసించడానికి, పనిచేయడానికి ఇది ఒక అత్యుత్తమ గమ్యస్థానంగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుపై ఇప్పటికే ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలు కన్నేశాయి. జపాన్‌కు చెందిన మారుబేని మరియు సింగపూర్‌కు చెందిన సెమ్‌కార్ప్ వంటి గ్లోబల్ కంపెనీలు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వంతో చేతులు కలిపాయి. ఈ సంస్థల రాకతో భారత్ ఫ్యూచర్ సిటీకి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు తోడవుతున్నాయి. పెద్ద ఎత్తున విదేశీ పెట్టుబడులు రావడం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడటమే కాకుండా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

వినోదం మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ ఫ్యూచర్ సిటీలో ఒక భారీ జూను కూడా ఏర్పాటు చేయబోతున్నారు. దీని కోసం రిలయన్స్ గ్రూప్‌కు చెందిన 'వంతారా' సంస్థతో ఇప్పటికే అవగాహన ఒప్పందం కుదిరిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. వంతారా అనుభవం ఈ జూ ఏర్పాటులో కీలక పాత్ర పోషించనుంది, తద్వారా పర్యాటకులకు ఇదొక అద్భుతమైన అనుభూతిని అందించనుంది. నగరంలోని ప్రజలకు ప్రకృతితో అనుసంధానం ఏర్పడేలా ఈ ప్రాజెక్టును డిజైన్ చేస్తున్నారు. యూఏఈ వంటి అభివృద్ధి చెందిన దేశం తెలంగాణతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం వల్ల సాంకేతిక మార్పిడి కూడా జరుగుతుంది. దుబాయ్, అబుదాబి వంటి నగరాలను ప్రపంచ స్థాయి ఆర్థిక కేంద్రాలుగా తీర్చిదిద్దిన యూఏఈ అనుభవం మన ఫ్యూచర్ సిటీకి ఎంతో ప్లస్ అవుతుంది. స్మార్ట్ గవర్నెన్స్, డిజిటల్ మౌలిక సదుపాయాలు, పట్టణ ప్రణాళికలో వారి సహకారం తెలంగాణకు ఒక పెద్ద అసెట్ అని చెప్పవచ్చు. ఈ స్నేహం కేవలం పెట్టుబడులకే పరిమితం కాకుండా, వ్యూహాత్మక అభివృద్ధికి దారితీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన తెలంగాణకు కొత్త పెట్టుబడుల వర్షం కురిపిస్తోంది. ప్రపంచ దేశాల మంత్రులు మరియు పారిశ్రామికవేత్తలతో ఆయన జరుపుతున్న చర్చలు రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నాయి. భారత్ ఫ్యూచర్ సిటీ కేవలం హైదరాబాద్ పరిసర ప్రాంతాలకే కాకుండా, మొత్తం రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేస్తుందని ఈ సమావేశం ద్వారా స్పష్టమైంది. తెలంగాణ గడ్డపై ప్రపంచ స్థాయి సౌకర్యాలను తీసుకురావాలన్న ప్రభుత్వ పట్టుదల ఇప్పుడు కార్యరూపం దాలుస్తోంది. మొత్తానికి భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ మరో గ్లోబల్ విక్టరీని అందుకుంది. యూఏఈ ప్రభుత్వ మద్దతు, అంతర్జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యం ,ప్రభుత్వం స్పష్టమైన విజన్ కలగలిసి ఈ నగరాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ స్మార్ట్ సిటీగా మార్చబోతున్నాయి. రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం దిశగా రాష్ట్రం వేగంగా దూసుకుపోతోందని చెప్పడానికి ఇవే నిదర్శనాలు.

## సింగరేణిని వాడుకుంటున్నారు

**మొదటిపేజీ తరువాయి**

జరిపించాలని రామచందర్ రావు డిమాండ్ చేశారు. గత పదేళ్లలో జరిగిన అవినీతి అంతా బయటకు రావాలంటే కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణే శరణ్యమని ఆయన స్పష్టం చేశారు. అప్పట్లో బీఆర్ఎస్ నేతలు సింగరేణిని తమ సొంత ఆస్తిలా భావించి ఇష్టారాజ్యంగా నిధులు మళ్లించారని, ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులు తమ అనుచరులకు కాంట్రాక్టులు ఇప్పించుకోవడంలో పోటీ పడుతున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యంగా కోల్ బ్లాక్స్ టెండర్ల రద్దు వ్యవహారంలో పారదర్శకత లోపించిందని రామచందర్ రావు ఈ సందర్భంగా ఎత్తి చూపారు. అసలు టెండర్లు ఎందుకు రద్దు చేశారో, దాని వెనుక ఉన్న అసలు కారణాలేంటో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మంత్రుల మధ్య వాటాల కోసం జరుగుతున్న అంతర్గత పోరు వల్ల రాష్ట్ర సంపద వృధా అవుతోందని ఆయన మండిపడ్డారు. ఈ వ్యవహారాలన్నీ చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పాత పద్ధతులనే కొత్త సీసాలో పోసి వడ్డిస్తున్నట్లు కనిపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు.

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఆడుతున్న డ్రామాను ఆయన బయటపెట్టారు. రెండు పార్టీలు కలిసి 'షాడో బాక్సింగ్' చేస్తున్నాయని, ఒకరినొకరు కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రెండేళ్లుగా విచారణ సాగుతున్నా కేవలం కిందిస్థాయి అధికారులను మాత్రమే బలిపశువులను చేస్తున్నారని, ఈ కుట్ర వెనుక ఉన్న అసలైన రాజకీయ నేతలను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ఆయన గట్టిగా నిలదీశారు. అధికారులే స్వయంగా ట్యాపింగ్ చేస్తారా లేక పైన ఉన్న నేతల ఆదేశాలతో చేశారా అనేది తేలాలన్నారు.

మునుగోడు ఉప ఎన్నికల సమయంలో బీజేపీని ఎలాగైనా ఓడించాలనే కుట్రతోనే పెద్ద ఎత్తున ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.



ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా సాగిన ఈ తతంగంపై పూర్తిస్థాయి విచారణ జరగాలని కోరారు. ఆనాడు ఫోన్ ట్యాపింగ్ ద్వారా బీజేపీ నేతల కదలికలను గమనిస్తూ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ప్రయత్నం జరిగిందని రామచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. దీని వెనుక ఉన్న సూత్రధారులు ఇప్పటికీ స్వేచ్ఛగా తిరగడం ఆశ్చర్యకరమని ఆయన వ్యాఖ్యానించారు.

కేంద్ర దర్యాప్తు సంస్థల వేగంపై వస్తున్న విమర్శలకు రామచందర్ రావు సాంకేతిక వివరణ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక వివాదాస్పద జీవో ద్వారా సిబిఐని రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకుందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేనిదే సిబిఐ ఏ కేసులోనూ నేరుగా జోక్యం చేసుకోలేదని, ఆ సాంకేతిక చిక్కు వల్లే విచారణ ఆలస్యం అవుతోందని వివరించారు. కానీ ఈడీకి అలాంటి నిబంధనలు లేవు కాబట్టే అనేక ఆర్థిక నేరాల్లో ఈడీ దూకుడుగా వ్యవహరిస్తూ కీలక నేతలను విచారిస్తోందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఏమాత్రం సహకరించడం లేదని, అందుకే విచారణలో జాప్యం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా లోపాయికారి ఒప్పందాలతో దర్యాప్తు సంస్థలకు సాక్ష్యాధారాలు అందించకుండా అడ్డుపడుతోందని ఆరోపించారు. అవినీతిని అంతం చేస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు బీఆర్ఎస్ నేతలతో సఖ్యతగా ఉంటూ పాత కేసులను అటకెక్కించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు. దీనివల్ల ప్రజలకు వ్యవస్థల మీద నమ్మకం పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో తెలంగాణలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఎదుగుతోందని రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ తర్వాత దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందని, ఇక్కడ బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను పెంచుతున్నాయని, అది త్వరలోనే బీజేపీకి అనుకూలంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు కూడా మార్పును కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్ సర్కార్' రావాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని, ప్రత్యక్షంగా బీజేపీ ప్రభుత్వం ఉంటేనే నిధులు నేరుగా ప్రజలకు చేరుతాయని వివరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను బీజేపీ సవాలుగా తీసుకుంటోందని, ఇందులో ఘనవిజయం సాధించడం ద్వారా అసెంబ్లీ ఎన్నికలకు పునాది వేస్తామని చెప్పారు. ప్రజలందరూ బీజేపీకి మద్దతుగా నిలబడాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. చివరగా పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. 'టీమ్ బీజేపీ తెలంగాణ'గా తమ నాయకులంతా ఏకతాటిపై ఉన్నారని, రాష్ట్ర అధ్యక్షుడి నేతృత్వంలో అందరం కలిసికట్టుగా పోరాడుతున్నామని పునరుద్ఘాటించారు.

## ఈ చిల్లర పాలిటిక్స్ మానుకో!

**మొదటిపేజీ తరువాయి**



ప్రభుత్వం పతనం అంచున ఉందని, అందుకే ఇలాంటి చిల్లర రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై వచ్చినవన్నీ నిరాధారమైన ఆరోపణలని, చట్టంపై తనకు పూర్తి గౌరవం ఉందని ఆయన పునరుద్ఘాటించారు. పోలీసులు ఎన్నిసార్లు విచారణకు పిలిచినా తాను హాజరవుతానని, దాచడానికి తన దగ్గర ఏమీ లేదని స్పష్టం చేశారు. ఏదో ఒక కేసులో తనను ఇరికించాలని సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు ప్రయత్నిస్తున్నారని, కానీ నిజం ఎప్పుడూ తన వైపే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విచారణ ప్రక్రియను కూడా రాజకీయం చేయడం సరికాదని ఆయన హితవు పలికారు.

ముఖ్యంగా విచారణకు సంబంధించిన వీడియో ఫుటేజీని ప్రభుత్వం బయటపెట్టాలని హరీశ్‌రావు డిమాండ్ చేయడం గమనార్హం. అధికారులు తనను అడిగిన ప్రశ్నలు, తాను చెప్పిన సమాధానాలు యథాతథంగా ప్రజలకు తెలియాలన్నారు. అలా కాకుండా, మీడియాకు తప్పుడు లీక్‌లు ఇచ్చి తన ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం ధైర్యంగా ఉంటే వీడియో మొత్తాన్ని విడుదల చేయాలని, అప్పుడే ఎవరి అసలు స్వరూపం ఏమిటో బయటపడుతుందని ఆయన సవాల్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను గాలికొదిలేసిందని హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై, ఇప్పుడు కేవలం దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఒక దండుపాళ్యం ముఠాల తయారైందని, ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతోందని మండిపడ్డారు. ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం విచారణ సంస్థలను వాడుకోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ పాలన కుంభకోణాల నిలయంగా మారిందని, ప్రతి శాఖలోనూ అక్రమాలు జరుగుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న స్కామ్‌లపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు తాను సిద్ధమని ఆయన ప్రకటించారు. పాలన చేతకాక, ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యానికి విఘాతమని అన్నారు. ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారు తిరగబడే రోజులు అతి దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే నోటీసులు ఇస్తున్నారని, కానీ ఇవే నోటీసులు కాంగ్రెస్ పతనాన్ని వేగవంతం చేస్తాయని ఆయన జోస్యం చెప్పారు. ఒక నాయకుడిని అణచివేయాలని చూస్తే, ఆ నాయకుడు మరింత బలంగా ఎదుగుతాడన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. తప్పుడు కేసులతో ప్రజాక్షేత్రంలో గెలవలేరని, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. కేవలం ఫోకస్ మార్చడానికి ఇలాంటి నాటకాలు ఆడటం మానుకోవాలని సూచించారు. మంత్రుల మధ్య సఖ్యత లేదని, ఎవరికి వారు గ్రూపులుగా విడిపోయి అధికార దాహంతో ఉన్నారని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వం లోపల జరుగుతున్న అంతర్గత పోరును కప్పిపుచ్చడానికి ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి తన బావమరిది స్కామ్‌ను కాపాడుకోవడానికి పడుతున్న తాపత్రయం రాష్ట్ర ప్రజలందరికీ అర్థమవుతోందని ఆయన చెప్పారు. ఇప్పటికైనా వ్యవస్థలను మేనేజ్ చేయడం ఆపి, వాస్తవాల వైపు చూడాలని డిమాండ్ చేశారు.

మొత్తానికి హరీశ్‌రావు సిట్ విచారణ ముగియడం ఒకెత్తయితే, ఆయన చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. ప్రభుత్వం తనను ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల పక్షాన పోరాటం ఆపేది లేదని ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఈ కేసు మరిన్ని మలుపులు తిరిగే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం హరీశ్‌రావు సవాల్‌ను స్వీకరించి విచారణ వీడియోను బయటపెడుతుందా లేదా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

# ట్యాపింగ్ కేసు లొట్టపీసు కేసు

- కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాటల యుద్ధం ప్రకటించారు
- తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు
- సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులో జరిగిన వ్యవహారాలు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇవ్వడంపై నిప్పులు చెరిగారు
- రేవంత్ రెడ్డి సర్కార్ కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు
- కుంభకోణాలను కప్పిపుచ్చుకోవడానికే డ్రామాలు ఆడుతున్నారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పెను సంచలనం సృష్టిస్తున్నాయి. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాటల యుద్ధం ప్రకటించారు. ముఖ్యంగా సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులో జరిగిన వ్యవహారాలు, మాజీ మంత్రి హరీష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇవ్వడంపై ఆయన నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి సర్కార్ కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని, అసలు కుంభకోణాలను కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. సింగరేణి బొగ్గు గనుల టెండర్ల ప్రక్రియలో కొన్ని వేల కోట్ల రూపాయల భారీ కుంభకోణం జరిగిందని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డికి అడ్డగోలుగా ప్రాజెక్టులు కట్టబెట్టారని, ఆయన ఈ మొత్తం స్కామ్‌కు కింగ్ పిన్ అని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, కేవలం సొంత మనుషులకు లాభం చేకూర్చేలా టెండర్ల ప్రక్రియను మార్చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ బొగ్గు స్కామ్‌లో కేవలం రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా కేంద్రంలోని బీజేపీ నేతలకు కూడా వాటాలు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి ఇందులో భాగస్వామ్యం ఉంది కాబట్టే, ఆయన ఇంత పెద్ద కుంభకోణం జరుగుతున్నా నోరు మెదపడం లేదని ధ్వజమెత్తారు. నైనీ బ్లాక్ టెండర్ల విషయంలో జరిగిన అవకతవకలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, సృజన్ రెడ్డి దక్కించుకున్న అన్ని టెండర్లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ స్కామ్ వెనుక ఉన్న అసలు దొంగలను బయటకు తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడంలో రేవంత్ రెడ్డి సిద్ధహస్తుడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బొగ్గు కుంభకోణం చర్చల్లోకి రాకుండా ఉండేందుకే ప్లాన్ ప్రకారం హరీష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు పంపించారని విమర్శించారు. రాత్రికి రాత్రే నోటీసులు ఇవ్వడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, ఇది చట్టబద్ధమైన విచారణ కాదని కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్య మాత్రమేనని కొట్టిపారేశారు. ఈ ప్రభుత్వం చేస్తున్న పనులన్నీ ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే వీరికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో జరుగుతున్న విచారణను కేటీఆర్ 'చిట్టి' విచారణగా అభివర్ణించారు. ఇది సిట్ విచారణ కాదని, సీఎం రేవంత్ రెడ్డి పంపే చిట్టీల ప్రకారం నడుస్తోందని ఎద్దేవా చేశారు. గతంలోనే సుప్రీంకోర్టు ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసినప్పటికీ, మళ్లీ విచారణ పేరుతో వేధించడం కేవలం రాజకీయ క్రీడలో భాగమేనని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులను మానసికంగా దెబ్బతీయాలనే కుతంత్రంతోనే కాంగ్రెస్ ఇలాంటి పనులకు ఒడిగడుతోందని కేటీఆర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా విచారణ అధికారులకు కేటీఆర్ గట్టి హెచ్చరికలు జారీ చేశారు. రాజకీయ నాయకులు చెప్పినట్లు ఆడుతూ చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న వారు రేపు ఉండరని, కానీ తప్పుడు పనులు చేసిన అధికారులు సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని అన్నారు. పదవీ విరమణ చేసిన అధికారులైనా సరే, వారు చేసిన తప్పులకు చట్టపరమైన విచారణ ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే అందరి లెక్కలు తేలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ప్రస్తుత కాంగ్రెస్ కేబినెట్‌ను కేటీఆర్ 'దండుపాళ్యం బ్యాచ్' తో పోల్చారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దందాలు, వసూళ్లు రాజ్యమేలుతున్నాయని, మంత్రులందరూ ఆ పనుల్లోనే నిమగ్నమయ్యారని ఆరోపించారు. ఒకవైపు ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు పాలకులు మాత్రం సెటిల్మెంట్లు చేసుకుంటున్నారని విమర్శించారు. ఈ అరాచక పాలన నుంచి ప్రజల దృష్టిని పక్కదారి పట్టించడానికే బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన ఘాటుగా స్పందించారు.

రాష్ట్రంలో జరుగుతున్న భూ అరాచకాలపై ఎందుకు విచారణ జరిపించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. రెవెన్యూ మంత్రి కొడుకు చేస్తున్న భూ కబ్జాలపై లేదా ఏఐసీసీ సెక్రటరీ డిమాండ్ చేసిన నిధులపై సిట్ విచారణ ఎందుకు వేయడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ నేతలు చేస్తున్న తప్పులు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత పార్టీ నేతల అవినీతిని పక్కన పెట్టి, ప్రతిపక్షాలను వేధించడమే లక్ష్యంగా పెట్టుకోవడం రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.

బీఆర్ఎస్ నాయకత్వం ఇలాంటి బెదిరింపులకు భయపడదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఉద్యమాల నుంచి వచ్చిన పార్టీ అని, జైళ్లు, కేసులు తమకు కొత్తేమీ కాదని గుర్తు చేశారు. ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా ప్రజల పక్షాన పోరాటం ఆపబోమని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రతి అన్యాయాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్తామని, రాబోయే రోజుల్లో తామే మళ్లీ అధికారంలోకి రాబోతున్నామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

మొత్తానికి కేటీఆర్ ప్రసంగం తెలంగాణ రాజకీయాల్లో హీట్ పెంచింది. ముఖ్యమంత్రి బావమరిదిపై నేరుగా అవినీతి ఆరోపణలు చేయడం, కేంద్ర మంత్రిపై విమర్శలు గుప్పించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం నుంచి ఎదురుదాడి ఎలా ఉంటుందో చూడాలి కానీ, కేటీఆర్ మాత్రం చాలా దూకుడుగా తన గళాన్ని వినిపించారు. కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రతి అడుగును తాము గమనిస్తున్నామని, సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తామని ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి.

# కేటీఆర్‌కు లొట్టపీసు ఒక్కటే తెలుసు

**మొదటిపేజీ తరువాయి**



ప్రధానంగా ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ గురించి ప్రస్తావిస్తూ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక వ్యక్తి వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూడటం, వారి అనుమతి లేకుండా సంభాషణలు వినడం ఈ దేశంలో ఎంత పెద్ద నేరమో కేటీఆర్ తెలుసుకోవాలన్నారు. చట్టం అనేది అందరికీ సమానమేనని, అధికారంలో ఉన్నాం కదా అని ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తే ఫలితం ఇలాగే ఉంటుందని హెచ్చరించారు. ఈ ఫోన్ ట్యాపింగ్ ఉదంతం కేవలం రాజకీయ కోణంలోనే కాకుండా, పౌరుల ప్రాథమిక హక్కుల ఉల్లంఘనగా ఆయన అభివర్ణించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలే టార్గెట్‌గా ఈ అక్రమ ట్యాపింగ్ సాగిందని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీనియర్ నేత షబ్బీర్ అలీతో పాటు తన ఫోన్‌ను కూడా నిరంతరం ట్యాప్ చేశారని ఆయన వాపోయారు. 2014, 2018 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వ్యూహాలను తెలుసుకోవడానికి, ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు, ఎవరి మద్దతు ఎటు ఉంది అనే విషయాలను సేకరించడానికి కేసీఆర్ సర్కార్ ట్యాపింగ్‌ను ఒక ఆయుధంగా మలుచుకుందని తీవ్ర విమర్శలు గుప్పించారు.

కేవలం రాజకీయ నాయకులనే కాకుండా, సమాజంలోని ఇతర రంగాల ప్రముఖులను కూడా వదల్లేదని ఆయన మండిపడ్డారు. ఐఏఎస్, ఐపీఎస్ వంటి కీలక అధికారులతో పాటు పారిశ్రామికవేత్తలు, సినిమా నటీమణుల ఫోన్లను కూడా అక్రమంగా విన్నారని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. ఇంతటి నీచమైన సంస్కృతికి బీఆర్ఎస్ నాయకులు తెరలేపారని, సొంత పార్టీ ఎమ్మెల్యేల మీద కూడా నిఘా పెట్టడం వారి అభద్రతా భావానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు లాంటివని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత హేయమైన చర్య అని, ఇలాంటి పనులు చేసిన వారు ఎవరైనా సరే చట్టం ముందు మోకరిల్లాల్సిందేనని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఇందులో దోషులుగా తేలిన వారు ఎంతటి వారైనా, ఏ హోదాలో ఉన్నా సరే కఠినమైన శిక్షలు పడతాయని హెచ్చరించారు. ఇప్పుడు జరుగుతున్న అరెస్టులు, విచారణ అంతా పక్కా ఆధారాలతోనే సాగుతోందని ఆయన వెల్లడించారు. అధికారులు ఇస్తున్న వాంగ్మూలాలే ఈ కేసులో కీలకంగా మారాయని, ఇందులో ప్రభుత్వం తలదూర్చాల్సిన అవసరం లేదని చెప్పారు.

దీనిని రాజకీయ వేధింపులుగా కేటీఆర్ చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, కానీ అది ఏమాత్రం వాస్తవం కాదని మహేష్ కుమార్ గౌడ్ కొట్టిపారేశారు. నిజంగా తమకు రాజకీయ కక్షసాధింపు చేయాలనే ఆలోచన ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజే బీఆర్ఎస్ నేతలను జైలుకు పంపేవాళ్ళమని గుర్తు చేశారు. విచారణ సక్రమంగా సాగాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సంయమనం పాటిస్తోందని, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరుగుతోందని ఆయన వివరించారు. రెండేళ్ల వరకు ఆగాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు.

తప్పు చేశారు కాబట్టే బీఆర్ఎస్ హయాంలో కీలక బాధ్యతల్లో ఉన్న ప్రభాకర్ రావు వంటి అధికారులు ఇప్పుడు విదేశాల్లో తలదాచుకుంటున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. నిజంగా వారు తప్పు చేయకపోతే విచారణకు సహకరించాలి కానీ, ఇలా దేశం దాటి పారిపోవడం వెనుక ఉన్న మర్మమేంటని ప్రశ్నించారు. వారు ఎక్కడ ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుందని, దోషులను వెతికి మరీ పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భయం అనేది తప్పు చేసిన వాళ్లలోనే ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

తెలంగాణ ప్రజల ప్రయోజనాలను, వారి వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అరాచకాలను ఒక్కొక్కటిగా బయటకు తీస్తామని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ధర్మబద్ధమైన పాలన అందిస్తామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితులుగా ఉన్న వారందరికీ న్యాయం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా బుకాయించడం మానేసి, జరిగిన తప్పును ఒప్పుకోవాలని సూచించారు. ఈ కేసులో వెలుగులోకి వస్తున్న విషయాలు చూస్తుంటే సామాన్యులు కూడా ఆశ్చర్యపోతున్నారని, వ్యవస్థలను బీఆర్ఎస్ ఎలా దుర్వినియోగం చేసిందో ఇప్పుడు అర్థమవుతోందని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని గత పాలకులు మర్చిపోయారని, దాని పర్యవసానమే ఇప్పుడు వారు ఎదుర్కొంటున్న పరిస్థితులని విశ్లేషించారు. ఇకనైనా కేటీఆర్ తన విమర్శలు ఆపి, వాస్తవాలను గ్రహించాలని కోరారు. చట్టబద్ధమైన విచారణకు సహకరించడం బాధ్యతాయుతమైన నాయకత్వ లక్షణమని ఆయన గుర్తు చేశారు.

## బెల్ట్ షాప్ నిర్వహణకు వేలం



**కామారెడ్డి , విశాలభారతి :** బెల్ట్ షాప్ నిర్వహణకు రూ.16.90 లక్షలకు వేలం.. ఓవైపు గ్రామాల్లో మద్య నిషేధాన్ని విధిస్తున్నట్లు గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తుంటే.. మరికొన్ని గ్రామాల్లో అడ్డదారుల్లో మద్యం విక్రయించేందుకు అక్రమంగా టెండర్లు నిర్వహిస్తూ కొంతమంది నాయకులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. ఇదెక్కడో మారుమూల గ్రామంలో అనుకుంటే పొరపాటే. కామారెడ్డి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో గల కామారెడ్డి మండలంలో గల మేజర్ గ్రామ పంచాయతీలోనే చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ గ్రామంలో కొంతమంది గ్రామస్తుల సమక్షంలో గ్రామానికి చెందిన వ్యక్తి ఏకంగా 16 లక్షల 90 వేల రూపాయలకు టెండర్ దక్కించుకోవడం గమనార్హం. అయితే టెండర్ దక్కించుకున్న వ్యక్తి వెనుక ఓ మద్యం వ్యాపారి హస్తం ఉన్నట్లుగా ప్రచారం సాగుతోంది. కాగా ఎక్సైజ్ అధికారుల కన్నుగప్పి వేలం పాట వేశారా, లేక వారి కనుసైగల మధ్యనే నిర్వహించారా? అనేది పలువురు చర్చించుకుంటున్నారు.

## పైరవీలు పక్కనపెట్టి గ్రామ సమస్యలపై దృష్టి పెట్టాలి



**కామారెడ్డి , విశాలభారతి :** నూతనంగా ఎన్నికైన సర్పంచులు పైరవీలను పక్కనపెట్టి గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. కామారెడ్డి పట్టణంలోని డిగ్రీ కళాశాలలో మంగళవారం నూతన సర్పంచులకు నిర్వహిస్తున్న శిక్షణ, కింగ్స్ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ సర్పంచులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు ప్రజాస్వామ్యానికి పునాది లాంటివని, ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని తెలిపారు.

**తాగునీరు, పారిశుధ్య పనులు...**

తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సీతక్క సూచించారు. ప్రభుత్వం గ్రామాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలన్నారు. గత రెండేళ్లుగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ కోసమే ఎన్నికలు నిర్వహించకుండా ఆపామని తెలిపారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ప్రణాళిక సంఘం ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధిపై స్టేట్ సెంట్రల్ ఫైనాన్స్ సమావేశం ఉంటుందన్నారు. మార్చిలోపు ఎన్నికలు నిర్వహించకుంటే నిధులు వెనక్కి పోయేవని తెలిపారు.

**వారం రోజుల్లో కేంద్ర నిధులు..**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు రూ.237 కోట్లను విడుదల చేసిందని, వారం రోజుల్లో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా విడుదల అవుతాయని తెలిపారు. సర్పంచ్ పదవి ఉంటే సరిపోదని, పని ఎలా చేయాలో తెలియాలనే ఉద్దేశంతో శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. నియెజకవర్గంతో పాటు జిల్లాలో అత్యధిక సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ కైవసం అయ్యాయని, ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లో సైతం గెలిపించాలని సూచించారు. సర్పంచులు సమస్యలను అన్నిటినీ పరిష్కరిస్తామని, వచ్చిన నిధులతో ప్రజలకు ఎక్కడ నిధులు అవసరమో, అత్యవసరం ఏదో గుర్తించి ఖర్చు చేయాలని సూచించారు.

**సర్పంచ్ లు గ్రామాల్లోనే ఉండాలి....**

సర్పంచులు గ్రామాల్లోనే ఉండాలని, పుట్టిన ఊరిని మర్చిపోవద్దని, ఊరుకు సేవ చేయాలని, కన్నతల్లిలా చూసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఉంటూ ప్రజల సంక్షేమం పథకాలను ఇంటింటికీ చేర్చాలన్నారు. పేదలకు ఆర్థిక భారం పడవద్దని ఉచిత కరెంట్ ఇస్తున్నామని, సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాల బలోపేతం కోసం రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. జీరో చైల్డ్ మ్యారేజెస్ స్టేట్గా ఉంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఆస్తులు, అంతస్థులు శాశ్వతం కాదని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండేలా పని చేయాలని సూచించారు.

## పరకాల పట్టణ అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల , విశాలభారతి :** పరకాల పట్టణ అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. టి.యు.ఎఫ్.ఐ.డి.సి (TUFIDC) నిధులతో పరకాల పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను డ్రైనేజీని మంగళవారం పలు కాలనీలలో అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...పరకాల పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని తన సంకల్పం అని, టి.యు.ఎఫ్.ఐ.డి.సి (TUFIDC) నిధులతో పరకాల పట్టణంలో చేపడుతున్న డ్రైనేజీ, రోడ్ల నిర్మాణంతో పరకాల పట్టణం నగర వాతావరణం ఉండేలా తన సంకల్పమని అన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**మొదటిపేజీ తరువాయి**

మున్సిపల్ పోరుకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే రిజర్వేషన్ల ప్రక్రియను కూడా కొలిక్కి తెచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు సంబంధించి మేయర్, చైర్‌పర్సన్ పదవుల కేటాయింపుపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదలయ్యాయి. బీసీ రిజర్వేషన్ల కోసం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా ఈసారి కేటాయింపులు జరగడం విశేషం. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో మహిళా నేతల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ఈసారి ఎన్నికల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఎన్నికల సంఘం కఠిన నిబంధనలను తెరపైకి తెచ్చింది. అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిమితిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కార్పొరేషన్లలో పోటీ చేసే అభ్యర్థులు గరిష్టంగా రూ. 10 లక్షలు, గ్రేడ్1 మున్సిపాలిటీల్లో రూ. 5 లక్షల వరకు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీనికోసం ప్రతి అభ్యర్థి నామినేషన్‌కు ముందే ఒక ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరవాలని, ఎన్నికల ఖర్చులన్నీ ఆ ఖాతా నుంచే జరపాలని ఎస్ఈసీ స్పష్టం చేసింది.

ఎన్నికల ప్రచారంలో భాగంగా చేసే ప్రతి ఖర్చుపై నిఘా పెట్టేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించుతున్నారు. ఫ్లెక్సీలు, సోషల్ మీడియా అడ్వర్టైజ్‌మెంట్‌లు, కార్యకర్తల భోజనాలు, వాహనాల అద్దె వంటి ప్రతి అంశాన్ని అభ్యర్థి వ్యయ ఖాతాలో లెక్కించాల్సి ఉంటుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే అనర్హత వేటు తప్పదని హెచ్చరికలు జారీ కావడంతో అభ్యర్థులు లెక్కల విషయంలో జాగ్రత్త పడుతున్నారు. గతంలో కంటే ఈసారి సోషల్ మీడియా ప్రచారానికి కూడా ఖర్చు పరిమితిని వర్తింపజేయడం గమనార్హం.

రాజకీయంగా చూస్తే తెలంగాణలో వాతావరణం అప్పుడే వేడెక్కింది. అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, ఇప్పటికే నియోజకవర్గాల వారీగా ఇంచార్జ్‌లను నియమించింది. ప్రభుత్వ పథకాల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధి పొందాలని చూస్తోంది. మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తన పట్టును నిరూపించుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. కేసీఆర్ నాయకత్వంలో పట్టణ ప్రాంతాల్లో ఉన్న పట్టును కాపాడుకోవాలని గులాబీ దళం భావిస్తోంది.

ఈ ఎన్నికల్లో మూడో శక్తిగా ఎదిగేందుకు బీజేపీ కూడా గట్టి ప్రయత్నాలే చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ నిధులు, అభివృద్ధి మంత్రాన్ని పఠిస్తూ పట్టణ ఓటర్లను ఆకట్టుకునే పనిలో పడింది. అలాగే పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ కూడా ఈసారి మున్సిపల్ బరిలో ఉంటామని ప్రకటించడం రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. యువత ఓట్లపై కన్నేసిన జనసేన, తెలంగాణలోని పట్టణ ప్రాంతాల్లో తన ప్రభావాన్ని చూపాలని ఆరాటపడుతోంది.

మరో ఆసక్తికర పరిణామం ఏమిటంటే, కవిత నాయకత్వంలోని తెలంగాణ జాగృతి నేతలు కూడా స్వతంత్రంగా లేదా ప్రత్యేక పంథాలో పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. దీనివల్ల కొన్ని చోట్ల త్రిముఖ లేదా చతుర్ముఖ పోటీ నెలకొనే అవకాశం ఉంది. సామాజిక సమీకరణాలు, స్థానిక సమస్యలే ఈ ఎన్నికల్లో ప్రధాన అజెండాగా మారనున్నాయి. ఏ పార్టీకి ఏ వార్డులో పట్టు ఉందో తేల్చుకునేందుకు ఈ మున్సిపల్ ఎన్నికలు ఒక లిట్మస్ టెస్ట్‌లా మారనున్నాయి.

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి నెలలోనే ఎన్నికల ప్రక్రియ అంతా పూర్తి చేసి, మార్చి నాటికి కొత్త పాలకవర్గాలు కొలువుదీరేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. కేంద్ర ఆర్థిక సంఘం నిధుల విడుదలకు స్థానిక సంస్థల ఎన్నికలు తప్పనిసరి కావడంతో, ఎలాంటి జాప్యం లేకుండా ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి యంత్రాంగాన్ని ఆదేశించారు. మొత్తానికి తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు 2026 రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులకు నాంది పలికేలా కనిపిస్తున్నాయి. పట్టణ ఓటర్ల మొగ్గు ఎటువైపు ఉందో తెలిస్తే, రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయ చిత్రం ఎలా ఉండబోతుందో ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. నోటిఫికేషన్ విడుదల కోసం అభ్యర్థులు, ఓటర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## బిజెపి పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం



**పరకాల , విశాలభారతి :** పరకాల మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి చైర్మన్ పదవిని కైవసం చేసుకుంటుందని మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో 22 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత వేముల ఆంజనేయులు బీజేపీలో చేరారు. కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పరకాల బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ తదిత రులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు అందరూ పార్టీ విజయాన్ని లక్ష్యంగా చేసుకొని సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, మేకల రాజవీరు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు జయంత్ లాల్, మేఘనాథ్ దేవనూరి, జిల్లా నాయకులు సిరంగి సతీష్ కుమార్, దగ్గు విజేందర్ రావు, చందుపట్ల రవీందర్ రెడ్డి, కుక్కల విజయకుమార్, మార్త రాజభద్రయ్య, మారేడుగొండ భాస్కరాచారి, దారుణ నారాయణదాసు, మిడిదొడ్డి నరేష్,దంచనాదుల కిరణ్, ముత్యాల దేవేందర్, దారుణ సునీల్, ఆకుల రాంబాబు, ఆకుల శ్రీధర్,బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ వేడుకను విజయవంతం చేయాలి



**కామారెడ్డి , విశాలభారతి :** టీఎన్జీవోస్ ఏర్పడి 80ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా త్వరలో ఎల్బీ స్టేడియంలో 80 వసంతాల బహిరంగ సభ నిర్వహించనున్నట్లు టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంగళవారం నిర్వహించిన సన్నాహక సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు.

**ఉద్యోగుల సమస్యలపై నిరంతర పోరాటం..**

ఉద్యోగుల సమస్యలపై ప్రతినిత్యం పోరాటం చేసే ఏకైక సంఘం టీఎన్జీవోస్ అని మారం జగదీశ్వర్ అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ బిల్స్ మంజూరు చేయించడంలో ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రతినెలా సుమారుగా రూ.750 కోట్లు జమ చేయిస్తూ ఇప్పటివరకు రూ.4,700 కోట్లకు పైగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న మూడు డీఏలను ఇప్పించుకోగలిగామని చెప్పారు. త్వరలో ఉద్యోగులకు హెల్త్ కార్డులు వస్తాయని తెలిపారు.

**సభకు సీఎం రేవంత్ రెడ్డి...**

త్వరలో నిర్వహించబోయే 80 వసంతాల సభకు సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు హాజరవుతారని జగదీశ్వర్ తెలిపారు. ఈ సభలోనే ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లభించే దిశగా ముందుకు వెళ్తామన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్, జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు కేంద్ర సంఘ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, జిల్లా సహాధ్యక్షుడు చక్రధర్, కోశాధికారి దేవరాజు, ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, పోచయ్య, అర్బన్ యూనిట్ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఆర్అండ్బీ ఫోరం అధ్యక్షుడు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం చరిత్రలో సువర్ణాధ్యాయం

- వెయ్యేళ్లు నిలిచేలా అభివృద్ధి
- దక్షిణాది కుంభమేళాకు జాతీయ స్థాయి గుర్తింపు
- తెచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, విశాలభారతి:**



ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర, దక్షిణాది కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్కసారలమ్మ జాతర నిర్వహణకు, శాశ్వత అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ. 251 కోట్లు కేటాయించి, చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి చేయడం పట్ల పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. మేడారంలో నూతనంగా నిర్మించిన గద్దెలను ముఖ్యమంత్రి ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే పాయం మంగళ వారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా, కేవలం తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితం కాకుండా, రాబోయే వెయ్యేళ్ల వరకు చెక్కుచెదరని విధంగా రాతి కట్టడాలతో శాశ్వత నిర్మాణాలు చేపట్టడం సీఎం రేవంత్ రెడ్డి గారి దూరదృష్టికి నిదర్శనమన్నారు. రూ. 251 కోట్లతో మేడారం రూపురేఖలు మార్చడం ద్వారా తల్లుల చరిత్రను చిరస్థాయిలో నిలిపారని కొనియాడారు. సమ్మక్క సారలమ్మ జాతర కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితమైనది కాదని, ఇది దేశంలోని వివిధ రాష్ట్రాల భక్తులు విశ్వసించే మహా జాతర అని అన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ పండుగను ఒక జాతీయ ఉత్సవంగా పరిగణించి ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. మేడారం జాతరను ఇంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభివృద్ధి చేసినందుకు కేవలం ఆదివాసీలే కాకుండా దేశం నలుమూలల నుండి వచ్చే కోట్లాది మంది భక్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సామాన్య భక్తుడిలా కుటుంబ సమేతంగా వచ్చి, తులాభారం వేసి మొక్కులు చెల్లించడం ద్వారా సీఎం భక్తిభావానికి, సంప్రదాయానికి పెద్దపీట వేశారని అన్నారు. మేడారం ప్రాంగణం, స్వాగత ద్వారాలు, జంపన్న వాగు స్నానఘట్టాలు, సెంట్రల్ లైటింగ్ వంటి ఏర్పాట్లు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉన్నాయని పేర్కొన్నారు. మేడారం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే మంత్రులు సీతక్క కి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి సమస్త భక్తజనం తరపున, పినపాక నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## 6.17 కోట్లతో డ్రెయినేజ్ శంకుస్థాపన

- రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్, విశాలభారతి:** నిజామాబాద్ బైపాస్ రోడ్డు కుడివైపున వరద నీటి డ్రెయినేజ్ నిర్మాణ పనుల కోసం రూ.6 కోట్లు 17 లక్షల నిధులతో మంగళవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు. బైపాస్ లహరి హోటల్ ముందు నుంచి సుమారు రెండు కిలోమీటర్ల మేర డ్రెయినేజ్ నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. బైపాస్ రోడ్డుపై వర్షాకాలంలో తరచూ నీరు నిల్వ కావడం, రోడ్డు దెబ్బతినడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేసి డ్రెయినేజ్‌ను వినియోగంలోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. రహదారులు దెబ్బతినకుండా వరద నీటిని కాల్వల ద్వారా సురక్షితంగా తరలించే విధంగా ప్రాజెక్ట్ రూపుదిద్దుకున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, పిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, నాయకులు ఉమ్మాజీ నరేష్‌తోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన చౌట శివకుమార్ గౌడ్



**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన పబ్బు బిక్షపతి వారం రోజుల క్రితం మరణించారు.వారి కుటుంబాన్ని బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు చౌట శివకుమార్ గౌడ్ పరామర్శించి తదనంతరం తన వంతు ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి 20వేలు రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చౌట వేణు గోపాల్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు పబ్బతి వెంకటేష్ గౌడ్,బిజెపి గ్రామశాఖ 5వ బూతు అధ్యక్షుడు చౌట సంపత్ గౌడ్,బీజేవైఎం మండల అధ్యక్షుడు పబ్బు వంశీ గౌడ్,గణేష్,నిమ్మల వెంకటేష్ గౌడ్,చంద్రశేఖర్,సాయి,వికాస్, జంగయ్య వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ప్రతి డివిజన్ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

**అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**



**నిజామాబాద్, విశాలభారతి:** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 16,17,37,38,39,21, 44,46వ డివిజన్లో పరిధిలో నీ పలు ప్రాంతల్లో టియుఎఫ్ ఐడి నిధుల కింద డివిజన్కు కోటి రూపాయలు చొప్పున అభివృద్ధి పనులకు అర్బన్ ఎమ్మెల్యే భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడానికి వచ్చిన అర్బన్ ఎమ్మెల్యే కు ప్రతి డివిజన్లో అడుగడుగునా ప్రజలు ఘనంగా స్వాగతం పలికి తమ కాలనీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం లో ప్రతి డివిజన్లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి అర్బన్ నియోజకవర్గం ప్రజలు మద్దతు పలికి బిజెపి పార్టీని మెజార్టీ స్థానాల్లో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ డిఇ, ఇంచార్జ్ మునిసిపల్ నగేష్ రెడ్డి మరియు పబ్లిక్ హెల్త్ ఏఇ లు శివకృష్ణ మరియు శంకర్ పాల్గొన్నారు.

## బీజేపీ దేశాన్ని అమ్మేస్తుంది

**హిందూ మహిళే నగర మేయర్**



**నిజామాబాద్, విశాలభారతి:** భారతదేశాన్ని బిజెపి పార్టీ వాళ్లు అమ్మేస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆరోపించారు. నిజామాబాద్ నగర మేయర్ హిందూ మహిళలనే ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే అన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని మాధవ నగర్,పాంగ్ర, బోర్గం (పి) డివిజన్ లో మొత్తం రూ. 2 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. పాంగ్ర 4 డివిజన్‌లో అంతర్గత తోడ్లు,సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి పనులకు రూ.1 కోటి నిధుల తో, బోర్గం (పి) రూ.1 కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. పాంగ్ర,,బోర్గం (పి) లో ఏర్పాటు చేసిన సభలో రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 4,5 డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ కాలంలో పట్టించుకోని మాధవ నగర్,పాంగ్ర,బోర్గం(పి) ని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కి రూ 10కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేశామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. మహిళ ల అభ్యుదయమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూమరెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్ పీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి 4వ డివిజన్ అధ్యక్షులు తరుణ్, 5వ డివిజన్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, మాజీ ఎన్ డి సి సి బ్యాంక్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, హనుమండ్లు, మునిపల్లి చిన్న సాయిరెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలో మంజూరైన పనులు త్వరగా పూర్తిచేయాలి

- పూర్తయిన వాటిని వినియోగంలోకి తీసుకురావాలి
- రోడ్డు విస్తరణలో నష్టపోయేవారికి న్యాయం చేయాలి
- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**



బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంజూరు చేయించిన పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఐదేండ్లలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రభుత్వం నుండి రూ. 2963 కోట్ల నిధులు రాబట్టి పనులు పూర్తి చేశారని చెప్పారు. మరో రూ. 474 కోట్లు మంజూరు చేయించారని ప్రభుత్వం మారడంతో వాటిని రెండేళ్లుగా పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. మున్సిపాలిటీలలో, గ్రామాల్లో అప్పుడు మంజూరైన నిధులను పనులను మార్పుచేసి కొత్త ప్రొసీడింగులు ఇవ్వడం మినహా అదనంగా నిధులు మంజూరు చేయలేదని చెప్పారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ చౌరస్తా నుండి నాగన్ పల్లి రోడ్ ఆక్టోపస్ వరకు రోడ్డు విస్తరణ కోసం హెచ్ఆర్డీసియల్ నిధులనుండి రూ. 60 కోట్ల నిధులు 2022 వ సంవత్సరంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంజూరు చేయించారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి కుమ్మరి బస్తీ , మున్నూరు సంఘం , పోచమ్మ బస్తీ , గౌడ బస్తీ , అంబేద్కర్ కాలనీ , అమ్మవారి గుడి , ముదిరాజ్ నగర్ మధ్యనుండి ఈ రోడ్డు విస్తరణ పనులు జరిగితే చాలా ఇళ్లకు నష్టం జరుగుతుందని ఆరోజు ప్రజలు అభ్యంతరం చెప్పారని అన్నారు. ఇండ్ల మధ్యలో విస్తరణ వెడల్పు తగ్గించి ప్రజలకు నష్టం జరగకుండా చూడడానికి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అనేకసార్లు ప్రయత్నించారని చెప్పారు. అసలు ఈ రోడ్డు వెయ్యడానికి వీలు లేదని ఆనాడు ప్రజలను రెచ్చగొట్టి , మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నాలు చేయించిన వాళ్ళు నేడు అదే రోడ్డుకు శిలాఫలకం వేస్తున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధికి తాము ఏమాత్రం ఆటంకం కలిగించేవాళ్లం కాదని , కానీ రోడ్డు విస్తరణలో ఇండ్లు , స్థలాలు కోల్పోయేవారికి న్యాయం జరిగేలా వారిని పిలిపించి ఒప్పించాలని ఆయన సూచించారు. మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఇండ్ల మధ్యన వదిలేసి తరువాత ఇండ్లు కూల్చే కుట్రలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి




- 'దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్
- పాల్గొన్న ఆర్మూర్, అర్బన్ ఎమ్మెల్యేలు, కలెక్టర్

**నిజామాబాద్, విశాలభారతి:**

ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయించేందుకు అధికారులు చొరవ చూపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పనుల ప్రగతిపై సమావేశంలో చర్చించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో జిల్లాలో వివిధ పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. కబ్జాదారులపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి, ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించాలని ఎం.పీ అర్వింద్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, దిశా కమిటీ ఆశన్న, లింగం, విజయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాటు పరిశీలించిన ముల్లి పావని జంగయ్య యాదవ్

**ఘట్కేసర్, విశాలభారతి:**

జీహెచ్ఎంసీ ఉప్పల్ జోన్. ఘట్కేసర్ సర్కిల్ శ్రీ శ్రీ శ్రీ గట్టు మైసమ్మ అమ్మవారి జాతర ఏర్పాటు పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ , డిప్యూటీ కమిషనర్ వాణి ఆలయ ఏవో భాగ్యలక్ష్మి , ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ గట్టు మైసమ్మ జాతర సందర్భంగా భక్తుల రాకపోకలకు అదేవిధంగా జాతీయ రహదారిపై జరుగుతున్న వంతెన నిర్మాణ పనుల వల్ల వాహనదారులకు ఎలాంటి ఇబంధులు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ ఇన్స్పెక్టర్ బాలస్వామి అదేవిధంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ ను కోరడం జరిగిందని, జాతర సందర్భంగా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ క్లియర్ చేయాలని పలు సూచనలు చేశారు వారితోపాటు కాంట్రాక్టర్ సత్తిరెడ్డి నీ రోడ్డుపై మట్టిని తొలగించి రోడ్లు క్లియర్ చేయవలసిందిగా కాంట్రాక్టర్ ను కోరడం జరిగింది. శ్రీ గట్టు మైసమ్మ జాతర దగ్గర సానిటేషన్. మంచినీటి సౌకర్యం. టాయిలెట్స్ సౌకర్యం మున్సిపల్ నుంచి ఏర్పాటు చేయాలని గత ఆరు సంవత్సరాల నుండి మున్సిపల్ ద్వారా ఏర్పాటు చేస్తున్నాం అనీ ప్రజల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ ప్రజల తరపున అధికారులను కోరడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్, మాజీ కౌన్సిలర్ కడుపుల్ల మల్లేష్, యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి, పోలీస్ అధికారులు, జీహెఎంసీ అధికారులు వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై




**దేవరుప్పుల, విశాలభారతి:** మండలకేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఎఫ్ఐ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన దేవరుప్పుల మండల ఎస్సై ఊర సృజన్ కుమార్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని,దేశాభివృద్ధికి పాటుపడాలని,విద్యార్థులది కీలకపాత్ర అని,అలాంటి విద్యార్థులు డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను అప్పనంగా వదిలేస్తున్నారని,విద్యార్థులు తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదని,భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్, స్వామి వివేకానంద,చంద్రశేఖర రావు ఇలాంటి ఎందరో యువ స్వాతంత్ర స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి స్వతంత్రాన్ని తీసుకొచ్చారని,వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని దేశం కోసం విద్యార్థులు ఆలోచించాలని,దేశ భవిష్యత్తు నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని ,ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ ఎవరైనా వాటికి అలవాటు అయినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని,ఎవరైనా అలాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వివరాలను వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని వారు ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ, ఏఎస్ఐ సదానందం,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా

- 18వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా వస్తున్న ఆశీర్వదించండి
- రాతుల వినోద్ నాయక్



చౌటుప్పల్, విశాలభారతి: మున్సిపాలిటీలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా అని రాతుల వినోద్ నాయక్ (సోను నాయక్) ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18వ వార్డు హనుమాన్ నగర్ లో ఎన్నో సేవా కార్యక్రమాలు,ఆర్థిక సహాయాలు చేశారు.18వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు,వార్డు ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడు,ముఖ్యంగా వార్డు సమస్యల్లో నీటి సమస్య,డ్రైనేజీ సమస్య ఉందని,మొదటగా ఈ రెండు సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.కష్టం విలువ తెలిసిన నాయకుడు,ప్రతి ఒక్కరిని పేరు పెట్టి ఆప్యాయంగా పిలిచే నాయకుడు.18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించండి.నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిని,నేను నాయకుడిని కాదు మీ సేవకుడిని నాకు ఊహ తెలిసినప్పటి నుండి ఈ హనుమాన్ నగర్ కాలనీలోనే ఉంటున్న అక్కడ సమస్యలు ఏంటో నాకు పూర్తిగా తెలుసు,మాటలు చెప్పడం కాదు నాకు అవకాశం ఇస్తే చౌటుప్పల్ పట్టణంలో ఉన్న 20 వార్డులలో అన్ని వార్డుల కంటే 18వ వార్డు అంటే ఏంటో అభివృద్ధి చేసి చూపిస్తా అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## నితిన్ నబిన్ నాయకత్వంలో పార్టీ దూకుడుగా ఉంటుంది

**గంగిడి మనోహర్ రెడ్డి బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు**



**చౌటుప్పల్, విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు రూరల్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జాతీయ నూతన అధ్యక్షులుగా నియమితులైన నితిన్ నబీన్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ చౌటుప్పల్ మున్సిపాలిటీ సమీపం బస్టాండ్ దగ్గర బిజెపి శ్రేణులు జై శ్రీరామ్ నినాదాలతో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది. నితిన్ నబిన్ నాయకత్వంలో పార్టీ మరింత దూకుడుగా ఉంటుందని రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్,రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్,భవనం మధుసూదన్ రెడ్డి,జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య,పోలోజు శ్రీధర్ బాబు,గుజ్జుల సురేందర్ రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,చినుకని మల్లేశం,ఆల చిరంజీవి,వనం ధనంజయ,పకీరు శ్రీనివాస్ రెడ్డి,బత్తుల జనార్ధన్,కడవేరు పాండు,ఉష్కాగుల నాగరాజు,జాల మల్లేశం,చేకూరి వెంకటేశం సీనియర్ నాయకులు బూత్ అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గుంటల రిజిస్ట్రేషన్లు

**బోధన్ సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు**



**నిజామాబాద్, విశాలభారతి:** వ్యవసాయ భూమిని లేవట్ చేయకుండానే గుంటల చొప్పున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారని రెంజల్ గ్రామ సర్పంచ్ తిరుపతి లలిత బుజ్జి తన లెటర్ ప్యాడ్ ద్వారా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు ఫిర్యాదు చేశారు. రెంజల్ మండల కేంద్రంలో వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి లేవట్ చేయకుండానే గుంటల మాదిరిగా విక్రయిస్తున్నారని తద్వారా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరుపుతున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు . నాలా కన్వర్షన్ చేసినట్లయితే ప్రభుత్వానికి గ్రామపంచాయతీకి ఆదాయం సమకూర్తుందని ఆ విధంగా కాకుండా అక్రమంగా గుంటల మాదిరిగా రిజిస్ట్రేషన్ ను చేయించడం జరుగుతుందని అట్టి అమ్మకాలు జరుపుతున్నటువంటి భూములను వెంటనే రిజిస్ట్రేషన్ ఆపివేయాలని ఆమె ఫిర్యాదుల పేర్కొన్నది.

## పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

- బోధన్ జిల్లా ప్రభుత్వం ఆసుపత్రిలో ఉచిత వ్యక్త మార్పిడి కేంద్రం
- ప్రారంభించిన ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**నిజామాబాద్, విశాలభారతి:** బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత రక్త మార్పిడి కేంద్రాన్ని పూనం ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త మార్పిడి కేంద్రం మొదటి అంతస్తులు ఉండడంతో రక్తమార్పిడి కొరకు రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు రోగులు. బంధువులు. స్థానిక ప్రజలు. తన దృష్టికి తీసుకువచ్చారని రోగులు ఇబ్బందులు పడకుండా ఆస్పత్రి ఆవరణలో గల ఆర్. ఎం. ఓ కార్యాలయానికి మార్చి డయాలసిస్ కేంద్రాన్ని పూనమ్ ప్రారంభించామన్నారు డయాలసిస్ రోగులు క్రింది భాగంలోకి మార్చడం వలన ఎంతో సంతోషం వ్యక్తం చేశారు ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు ప్రసూతి కొరకు ఆస్పత్రికి వచ్చే గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు నెలకు 80 కేసులకు పైగా సాధన ప్రసృత్యులు నిర్వహిస్తున్నారని అన్నారు ఉచిత డయాలసిస్ కేంద్రానికి 40 నుండి 50 వరకు డయాసిస్ చేయించుకుంటున్నారని నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లకుండా ఇక్కడే చికిత్సల నిర్వహించు కోవడం వలన రోగులకు ₹3,000 వరకు మిగులుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహత్యం ఉర్దూ అకాడమీ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషామొయినుద్దీన్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి. ఆస్పత్రి సూపర్డెంట్ రాహుల్. ఆర్. ఎం ఓ రహీం. వైద్యులు సోఫీ. బల్బీర్ సింగ్. విగ్నేశ్వర్. ప్రవీణ్. నర్సింగ్ సూపర్డెంట్ శోభ ఆస్పత్రి సూపర్వైజర్ ఉష తదితరులు ఉన్నారు.

## దశ దిశ కర్మలకు ఆర్థిక సహాయం



**విశాలభారతి, కరకగూడెం:** మండలం వెంకటాపురం గ్రామపంచాయతీ పాపాయిగూడెం ఈసం పాపమ్మ అనారోగ్య తో మరణించడం జరిగింది దశ దిశ కర్మలకు ఆర్థిక సహాయం చందా నరసింహారావు ట్రస్ట్ ద్వారా వారి కుటుంబానికి సహాయం చేయడం జరిగింది టిడిపి నాయకులు చందా మధు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈసం స్వామి గొగ్గలి బాబురావు చర్ప నాగేశ్వరరావు భుజంగరావు కవిత కృష్ణ ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఉషారాణిని పరామర్శించిన నూతక్కి సాంబశివరావు



**కురవి విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన దళిత రత్న అవార్డు గ్రహిత, వార్డు సభ్యులు దైద భద్రయ్య సతీమణి, అంగన్వాడీ సూపర్వైజర్ దైద ఉషారాణి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిఆరెస్ మండల ప్రధాన కార్యదర్శి, కురవి గ్రామ పంచాయతీ సీనియర్ వార్డు సభ్యులు నూతక్కి సాంబశివరావు మంగళవారం ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఉషారాణి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కోకన్వీనర్ బేతమల్ల సహాదేవ్, దైద సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారిణి డోలి కృష్ణవేణి ప్రథమ వర్ధంతి

**హాజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్లు శాంతి, సబితలు**



**సికింద్రాబాద్, విశాలభారతి:** మలిదశ తెలంగాణ ఉద్యమ కారిణి డోలి కృష్ణవేణి ప్రథమ వర్ధంతి అదివారం అల్వాల్ తెలంగాణ జేఏసీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిశోర్ గౌడ్ లు హాజరై కృష్ణవేణి చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.అనంతరం కృష్ణవేణిపై రాసిన పాటల సీడీని అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కృష్ణవేణి సగటు మహిళగా కాకుండా తెలంగాణ ఉద్యమంలో తన భర్త పిల్లలతో పాల్గొని ఇంతమంది అభిమానులను ఉద్యమ సహచరులను సంపాధించుకున్నగొప్ప వీరమాత అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమసయంలో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని హామీలు ఇచ్చారని ఇచ్చిన హామి ప్రాకారం వారి కుటుంబాలకు స్థలం ఇచ్చి వారిని సన్మానించారని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు డోలి సుధీర్, పుట్నాల కృష్ణ,పి.సురేందర్ రెడ్డి, రాపర్తి చంద్రశేఖర్, సి.ఎల్ యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిశోర్ గౌడ్,శ్రీధర్ గౌడ్, ఢిల్లీ పరమేష్,మందశోభన్ బాబు, పవన్,సాజిద్ పాల్గొన్నారు.

## పరిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**అసిస్టెంట్ అడిషనల్ కమిషనర్**



**కీసర, విశాలభారతి :** మంగళవారం ఉదయం కీసర డివిజన్ శివాజీ నగర కాలనిలో పర్యటించిన అసిస్టెంట్ అడిషనల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి.కాలనిల్లో డిప్యూటీ కమిషనర్ వసంత రెడ్డితో కలిసి కాలినడకన పర్యటించి సందర్శించారు.ఈ సంధర్భంగా మల్కాజిగిరి అసిస్టెంట్ అడిషనల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెత్త తీయడంతో మన పని అయిపోదు అని అన్నారు.రోడ్డు పక్కన అయిన కాలనిలో అయిన రాళ్ళు,కానీ చెట్లు ఉన్న పరిశుభ్రం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.అలాగే ప్రతి రోజు శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టీ సమస్యలు పరిష్కరించాలి అని తెలిపారు.దోమల నివారణ మందు కూడా కాలనీల్లో కొట్టడం మరిచిపోయారు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు కావున వెంటనే పిచికారి చేయాలి అని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్ల హంగామా



**రాజేంద్రనగర్, విశాలభారతి:** రాజేంద్రనగర్ ఉప్పరపల్లి చౌరస్తా వద్ద ఆటో యూనియన్ బందు పిలుపు మేరకు కొంతమంది ఆటో డ్రైవర్లు హంగామా సృష్టించారు. రోడ్డుపై వెళ్తున్న ఆటోలను అడ్డగించి, వాటిలో ప్రయాణిస్తున్న ప్రయాణీకులను బలవంతంగా దింపివేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తెలంగాణ ఆటో కార్మికులు చేపట్టిన బందుకు అన్ని ఆటో డ్రైవర్లు సహకరించాలని డిమాండ్ చేస్తూ, బందు కొనసాగుతున్న సమయంలో ఆటోలు నడపవద్దని ప్రయాణిస్తున్న డ్రైవర్లను హెచ్చరించారు. ఈ క్రమంలో కొంతమంది ఆటోలను బలవంతంగా ఆపి, డ్రైవర్ల వద్ద నుంచి తాళాలు లాక్కోవడంతో ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అధికారికంగా ప్రకటించని బందుల పేరుతో రోడ్డుపై ఆటోలను అడ్డుకోవడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## వైభవంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**పాల్వంచ, విశాలభారతి:** ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీవాసవి మాత ఆత్మార్పణం దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు పాల్వంచ పట్టణంలోని నటరాజ్ సెంటర్ అపోలో మెడికల్ దగ్గర నుండి లలిత పరమేశ్వరి అమ్మవారి గుడి దాకా పల్లకిలో అమ్మవారిని పాటలతో కీర్తనలతో పాల్వంచ పట్టణ ఆర్య వైశ్యులు మరియు వాసవి అమ్మ వారి సేవాదళ్ సభ్యుల చే ఊరేగింపుగా తీసుకువెళ్లి అక్కడ గర్భగుడిలో ఉన్న పంచలోహ వాసవి మాత అమ్మవారికి వేద పండితులు గోవిందాచార్యులు ఆధ్వర్యంలో అభిషేకములు,పూజలు,అష్టోత్తరములు, జరిపించారు.ఈ సందర్భంగా పాల్వంచ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం వాసవి అమ్మవారు ఆత్మగౌరవానికి ప్రతీక గా,ఆదిపరాశక్తిగా అవతరించి హోమగుండము ను ఏర్పాటు చేసుకొని ఆత్మార్పణం చేసుకొని ఆర్య వైశ్యులకు కులదైవం వాసవి మాతగా అయింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ ఆర్యవైశ్య మండల అధ్యక్షులు, వాసవి క్లబ్ నాయకులు చలవాది ప్రకాష్ రాజ్యలక్ష్మి దంపతులు,దారా నరసింహారావు, కొప్పరపు వీరబాబు,బండారు శ్రీనివాస్, మిట్టపల్లి మధు, చారుగుళ్ళ దేవి ప్రసాద్,పెండ్యాల సతీష్ రోజాలక్ష్మి దంపతులు,బచ్చు శ్రీనివాస్,మాలే రాజేష్,గర్రె శివ, అరవపల్లి వెంకటేశ్వరరావు, కొంకిమళ్ళ వరప్రకాష్ వాసవి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు మున్సిపాలిటీకి మోక్షం ఎప్పుడో..?

- **ఎన్ని మున్సిపాలిటీలు, పంచాయతీలు**
- **తల రాతలు మారినా మణుగూరు మున్సిపాలిటీ మాత్రం మారడం లేదు.**

**మణుగూరు, విశాలభారతి:**




ఎన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల తలరాతలు మారిన మణుగూరు మున్సిపాలిటీ మాత్రం మారడం లేదు. మణుగూరు మున్సిపాలిటీకి మోక్షం ఎప్పుడు లభిస్తుందోనని ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అది పంచాయతీ కాక, ఇటు మునిసిపాలిటీ కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మణుగూరు మున్సిపాలిటీలో అభివృద్ధి జాడ కాన రావడం లేదు. పంచాయతీగా ఉన్నప్పుడు ఎంతో చక్కగా ఉండేది, చక్కగా వందరోజుల పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు కానీ ఇప్పుడు మున్సిపాలిటీ అనే ఒక తోక ఒకటి తగిలించడంతో వందరోజుల పని ప్రజలకు కరువైపోయింది. నిరుపేదలకు బతుకు భారం అయిపోయింది, ఈ పాపం ఎవరిది రాజకీయ నాయకుల స్వలాభం కోసం నిరుపేదలు బలైపోతున్నారు అటు పంచాయతీ ఎన్నికలు లేక ఇటు మునిసిపాలిటీ ఎన్నికలు లేక ఆయన కరువైపోయింది. అసలు ఆ గ్రామాలను పట్టించుకునే అధికారులు గాని నాయకులు గాని వారి జాడ కనిపించడం లేదు. మున్సిపాలిటీ ఎన్నికలు లేక పాలన కరువైపోయింది. పల్లెటూర్లను తీసుకువచ్చి మున్సిపాలిటీలో కలిపి ఆనందాన్ని పొందుతున్నారు. ఎలాంటి అభివృద్ధి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మణుగూరు మున్సిపాలిటి లో అధికారులు మాత్రం దర్జాగా మున్సిపాలిటీ పనులు వసూలు చేస్తున్నారు. మున్సిపాలిటీ అంటే ఎలా ఉండాలో అందుకు భిన్నంగా మణుగూరు మున్సిపాలిటీని చూస్తే సరిపోతుంది. వీధిలైట్లు వెలగవు, దోమల మందు, పిచికారి బ్లీచింగ్ చేయడం, కాలువల శుభ్రం చేయడం, చెత్త సేకరణ ఇలాంటివి ఏవీ ఈ మున్సిపాలిటీ లో ఉండవు, అసలు కనిపించవు. కానీ పేరుకు మాత్రమే ఇది మున్సిపాలిటీ. పన్నులు వసూలు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ అభివృద్ధిపై ఏ మాత్రం లేదు. మున్సిపాలిటీ పేరు మీద ఎంతో నగదు ఖర్చు చేసే వాహనాలను కొనుగోలు చేస్తున్నారు బిల్లులు రాగానే ఆ వాహనాలు ఎటు పోతున్నాయి కూడా ఎవరికి అర్థం కాని పరిస్థితి. మున్సిపల్ కమిషనర్ మారినప్పుడల్లా ఏదో ఒక వాహనాన్ని కొనుగోలు చేస్తున్నారు, అసలు వాహనాలు ఎందుకు కొనుగోలు చేస్తున్నారో, ఎక్కడ వాడుతున్నారో అవి ఎందుకు కానరావడం లేదో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కొన్ని లక్షల రూపాయలను మునిసిపాలిటీ నగదు దుర్వినియోగం చేశారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని, ఎన్నికలు నిర్వహించాలని పలువురు ప్రముఖులు కోరుతున్నారు.

## కాంట్రాక్టర్‌ల దుశ్చర్య వల్లే యువకుడి మృతి



**రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ**

**మణుగూరు, విశాలభారతి:**

మణుగూరు మండలంలోనీ తిర్లాపురం ఇసుక ర్యాంప్లో బడా బాబుల, కాంట్రాక్టర్ ల హవా జోరుగా నడుస్తోందని రేణుక అక్షర మండల కమిటీ అధ్యక్షురాలు పూనం సరోజ పేర్కొన్నారు. మంగళవారం నాడు ఆమె మీడియాతో మాట్లాడుతూ సొసైటీ ర్యాంపుల్లో ఇసుక తీసుకెళ్లేందుకు లారీలుకు దారులు వేయడం ఏ నిబంధన ప్రకారం జరుగుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. నిత్యం పర్యవేక్షిస్తున్నామని చెప్పే టి జి ఎం డి సి అధికారులకు గోదావరి తల్లి నీ ఇబ్బందులకు గురి చేసే విధంగా ఏర్పాటు చేసిన రహదారులు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. గోదావరి లో ఇసుక నాణ్యత పరిశీలన కోసం తీసిన గుంతలు తిరిగి పూడ్చకపోవడం వల్లే యువకుడి మృతి చోటు చేసుకుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి అని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పని వారికి కనీసం రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడో పుట్టి పొట్ట కూటి కోసం వచ్చిన వారికి పని సమయంలో రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా సొసైటీల్లోకి చొరబడిన బడా కాంట్రాక్టర్ల కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించాల్సిన ర్యాంపులు శ్రమ దోపిడీ కేంద్రాలుగా మారాయన్నారు. ఏజన్సీ ఏరియాలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, బడా కాంట్రాక్టర్ ను తరిమికొట్టేందుకు కదిలి రావాలని ఆదివాసీ సంఘాలు, దళిత సంఘాలు ఈ ఘటన పై వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. స్థానిక కలెక్టర్ ఈ ఘటనపై వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని ఆమె కోరుతున్నారు.ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చి మృతి చెందిన బాధితుడి కుటుంబానికి న్యాయం జరగాలంటే పారదర్శక విచారణ తప్పనిసరిగా జరగాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రెవెన్యూ, పోలీసు, మైనింగ్ శాఖలతో సంయుక్త విచారణ జరపాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా ,కోరి శ్యామల, కన్నాపురం వసంత ,రెడ్డిబోయిన రేణుక , బాడిష పార్వతి,సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ అవగాహన సదస్సు



**పాల్వంచ విశాలభారతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో ఐ హెచ్ ఆర్ ఏ పాల్వంచ మండల ప్రెసిడెంట్ గుంట్రు వేణు ఆధ్వర్యంలో రాజ్యాంగ అవగాహన సదస్సు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐ హెచ్ ఆర్ ఏ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ మారెల్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం అని రాజ్యాంగం ప్రతి పౌరునికి స్వేచ్ఛ సమానత్వం సమ న్యాయం కల్పిస్తుందని వివరించారు.రాజ్యాగంలో పొందుపరిచిన మౌలిక హక్కులు బాధ్యతలు విద్యార్థులు తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుండే రాజ్యాంగ పట్ల అవగాహన కలిగి ఉంటే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల రెస్పాండెంట్ జి భాస్కరరావు ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల సిబ్బంది పాత్రికేయులు విద్యార్థులు మరియు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ కీలక నియామకాలు

- **సింగరేణి సత్తుపల్లి ఏరియాలో యూనియన్ బలోపేతానికి కొత్త బాధ్యతలు**
- **క్రాంతి కుమార్‌కు జాయింట్ జనరల్ సెక్రటరీ బాధ్యతలు**
- **కోటేశ్వరరావుకు సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ పదవి**
- **ఐఎన్టీయూసీ సెంట్రల్ కోర్ కమిటీ ఉత్తర్వులు**
- **కార్మిక హక్కుల సాధనకు నిరంతర కృషి చేయాలని సూచన**
- **యూనియన్ బలోపేతమే లక్ష్యంగా నాయకత్వం పిలుపు**





**సత్తుపల్లి, విశాలభారతి:** సింగరేణిలో నూతనంగా ఏర్పాటైన సత్తుపల్లి ఏరియాలో ఐఎన్టీయూసీ యూనియన్‌కు సంబంధించిన కీలక నియామకాలు జరిగాయి. ప్రస్తుత సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్న తీగల క్రాంతి కుమార్‌ను ఐఎన్టీయూసీ సెంట్రల్ కోర్ కమిటీ జాయింట్ జనరల్ సెక్రటరీగా నియమిస్తూ, అలాగే కోటేశ్వరరావును సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ యూనియన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు, కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి కార్మికుడికి ఎల్లప్పుడూ అందు బాటులో ఉండి, వారి సమస్యలను యాజమాన్య దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలని కోరారు. తమపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన యూనియన్ నాయకత్వానికి క్రాంతి కుమార్, కోటేశ్వరరావులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు డా. జి. సంజీవ రెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, స్థానిక శాసనసభ్యుడు మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ రజాక్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, భద్రతా ప్రమాణాల మెరుగుదల కోసం యూనియన్ తరఫున నిరంతరం పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు.

## బిజెపి జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబీన్ ఏకగ్రీవం

**సంబరాలు జరుపుకున్న నాయకులు**



**సికింద్రాబాద్, విశాలభారతి:** బిజెపి జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయం అని పలువురు నాయకులు అన్నారు.దేశానికి సేవ చేయడం నాయకత్వం బిజెపి ని మరింత బలోపితం చేయాలని ఆశిస్తూ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్న బిజెపి నిజాంపేట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ నాగరాజ్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా , భారతీయ జనతా పార్టీ మోర్చా నిజాంపేట అధ్యక్షులు పి వెంకటేష్ ముదిరాజ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ రేపు రాబోయే ప్రతి ఎలక్షన్లు భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించాలని ఆశిస్తూ అందరికీ స్వీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## జాగో భాగ్యనగర్.. ఛలో బాలాపూర్..!



**సికింద్రాబాద్, విశాలభారతి:** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24న శనివారం బాలాపూర్ లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలని కోరుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్ పార్సిగుట్ట, న్యూ అశోక్ నగర్, సంజీవపురం, అంబర్ నగర్ బస్తీ లో పర్యటించి కరపత్రాలను అందజేసి ధర్మరక్షణ సభకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వినర్ భాస్కర్ గిరి,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బౌద్ధనగర్ డివిజన్ కన్వినర్, డివిజన్ బీజేవైఎం ప్రెసిడెంట్ లడ్డ,బీజేపీ బౌద్ధనగర్ డివిజన్ ప్రెసిడెంట్ సాయి ప్రసాద్ గౌడ్,భాస్కర్ గౌడ్,కృష్ణ రావ్ మాదిగ,పవన్ గౌడ్,జయంత్,అరుణ్ కుమార్ టిల్లు, సంతోష్ నేత,అర్వింద్,మణికంత్,సాయి, బాలయ్య, కుమార్ నేత, టీవీ కుమార్ వివిధ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- **మహిళా సమాఖ్య భవన నిర్మాణాలకు నిధులు మంజూరు**
- **కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం**



**కేశంపేట,విశాలభారతి:** మహిళల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం మహిళ సంఘాలకు సమాఖ్య భవనాలకు శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం అన్నారు. కేశంపేట మండలపరిధిలోని బొదునంపల్లి, పుట్టోనిగూడ, మంగలిగూడ, దత్తాయిపల్లి, లింగంధన, అల్వాల్, పోమాల్ పల్లి, బైర్ఖాన్ పల్లి, పాటిగడ్డ, సంతాపూర్, కోనాయిపల్లి గ్రామాలలో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలకు 10 లక్షల చొప్పున ఒక కోటి పది లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని, అందులో భాగంగా ప్రభుత్వం మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందన్నారు.మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలకు శాశ్వత వేదిక ఉండేలా భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. మండలానికి మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాల కోసం నిధులు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## స్పీకర్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

- **మాజీ ఎమ్మెల్యే ఆనంద్ భ్రమలో మాట్లాడుతున్నారు**
- **గూడెం రాములు యాదవ్ ధ్వజం**



**మర్పల్లి, విశాలభారతి:** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై మాజీ ఎమ్మెల్యే ఆనంద్ చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నానీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాముల యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తన ఉనికిని చాటుకోవడానికే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. భ్రమలో మాజీ ఎమ్మెల్యే ఉన్నారన్నారు.స్పీకర్ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుంటే, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ మాత్రం అది తట్టుకోలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారని వారు ధ్వజమెత్తారు. ప్రజల మన్ననలు పొందుతున్న నాయకుడిపై లేనిపోని ఆరోపణలు చేయడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాను చేసిన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఈ తరహా రాజకీయాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు.

## కాటేదాన్ పరిశ్రమల తరలింపుకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ధర్నా



**రాజేంద్రనగర్,విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాటేదాన్ ప్రాంతంలోని పరిశ్రమలను తరలించవద్దంటూ మంగళవారం అరంగర్ చౌరస్తా, హైదరాబాద్ వద్ద నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా "హైదరాబాద్ వద్దు - సైబరాబాద్ ముద్దు", "హైదరాబాద్ జిల్లా వద్దు - రంగారెడ్డి జిల్లా ముద్దు", "కాటేదాన్ పరిశ్రమలను తరలించవద్దు" అంటూ నినాదాలు చేశారు. కాటేదాన్ ప్రాంతంలోని పరిశ్రమల తరలింపు వల్ల వేలాది మంది కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. శ్రీధర్ రెడ్డి, నిరంజన్, పాషా, నరసింహ, బాలరాజ్, ఆనంద్, రాజు, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

# తెలంగాణలో ఉద్యమకారులకు అన్యాయం

- ఉద్యమకారుల సంక్షేమం కోసం కవితక్క పోరాటానికి ఉద్యమకారుల మద్దతు
- తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి
- ఉద్యమకారుల సమస్యలపై కవితకు అధ్యయన నివేదిక అందసిన కమిటీ



**రంగారెడ్డి, విశాలభారతి:** తెలంగాణలో గత, ప్రస్తుత ప్రభుత్వాలలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని, పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో తామే పరాయి వాళ్ళమైపోయామని ఉద్యమకారులు ఆవేదన చెందుతున్నారని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల స్థితిగతులు, వారు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, అలాగే ఉద్యమ సమయంలోనూ, ప్రస్తుతం వారు అనుభవిస్తున్న కష్టనష్టాలపై 'తెలంగాణ జాగృతి ఉద్యమకారుల సంక్షేమ కమిటీ' గత పది రోజులుగా విస్తృత అధ్యయనం చేసిందని అన్నారు. ఈ అధ్యయనంలో రూపొందించిన సమగ్ర నివేదికను సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు స్టీరింగ్ కమిటీ ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులపై ప్రభావం చూపుతున్న సామాజిక, ఆర్థికపరమైన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలను అధ్యయన నివేదికలో పొందుపరిచినట్లు తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితమ్మ నిరంతరం పోరాటం చేస్తున్నారని అన్నారు.ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, గతంలో అధికారంలో వున్న బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చకుండా వారిని దగా చేశాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం కవితమ్మ చేపట్టే పోరాటానికి రాష్ట్రంలోని ఉద్యమకారులు, ఉద్యమ సంఘాలు సంపూర్ణ సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యయన కమిటీ సభ్యులు,జాగృతి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ములుగు జిల్లా అధ్యక్షుడు నంగావత్ రాజేష్, శీలం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

- ఎస్పీ రోహిత్ రాజు




**పాల్వంచ విశాలభారతి:** ఎస్పీ రోహిత్ రాజు అదిరిపోయే మెసేజ్ ఇచ్చారు. పాల్వంచలోని కెఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసులు నిర్వహించిన అరైవ్‌అలైవ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని స్టూడెంట్స్‌కి రోడ్డు భద్రత పై గట్టిగా అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను కంట్రోల్ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఈ ప్రోగ్రామ్‌లో ఎస్పీ మాట్లాడుతూ.. హెల్మెట్ పెట్టుకోవడం, సీట్ బెల్ట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. ట్రాఫిక్ పోలీసులు ఉన్నా లేకపోయినా సెల్ఫ్ డిసిప్లిన్ ఉండాలని, అప్పుడే యాక్సిడెంట్లను ఆపగలమని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం లాంటివి ఎంత డేంజరో వీడియోల ద్వారా స్టూడెంట్స్‌కి కళ్ళకు కట్టినట్లు చూపించారు. "మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా వాల్యూ ఇవ్వండి" అని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతేకాదు, గంజాయి విషయంలో కూడా ఆయన వార్నింగ్ ఇచ్చారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పట్టుబడితే ఊరుకునేది లేదని, డైరెక్టుగా జైలుకే పంపిస్తామని హెచ్చరించారు. యువత ఇలాంటి అలవాట్లకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దని, చక్కగా చదువుకుని పేరెంట్స్ కలలను నిజం చేయాలని కోరారు. ఈ ఈవెంట్‌లో పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, రవాణా శాఖ అధికారులు, కాలేజీ మేనేజ్‌మెంట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేట్ ఆశా వాహుల నుండి అప్లికేషన్లు స్వీకరణ

- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



**కొత్తగూడెం, విశాలభారతి:** ఒక్క ఛాన్స్ ఇస్తే కార్పొరేటర్ గా గెలుస్తామంటు అప్లికేషన్ ఇచ్చేందుకు వచ్చిన పలువురు కాంగ్రెస్ డివిజన్ నాయకుల నుండి జిల్లా పార్టీ కార్యాలయంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పార్టీ జెండా మోసిన తమకు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అవకాశం కల్పించాలంటు పోటీ పడుతున్న వారి నుండి అప్లికేషన్ లు స్వీకరించిన నాగా సీతారాములు అర్హులైన వారికి పార్టీ బి ఫామ్ ఇస్తుందన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలని, అధిష్టానం సర్వే ద్వారా అభ్యర్థుల ఎంపికను నిర్ణయిస్తుందని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కదం తొక్కుదామని, ప్రజా ప్రభుత్వంలో పేదల కోసం తీసుకొచ్చిన పథకాలు అమలు చేస్తున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు.

# ముస్లిం సంక్షేమానికి పెద్దపీట

- సత్తుపల్లిలో కాంగ్రెస్ అభివృద్ధివైపు అడుగులు
- జహార్ నగర్ ఈద్గా చుట్టూ రూ.15 లక్షలతో అభివృద్ధి పనులు
- ఎన్‌టీఆర్ నగర్ మసీదు ఆవరణలో రూ.5 లక్షలతో షెడ్ నిర్మాణం
- ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధత

**సత్తుపల్లి, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. మంగళవారం సత్తుపల్లిలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆమె భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. సత్తుపల్లి పట్టణంలోని జహార్ నగర్ ఈద్గా పరిసరాల్లో రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు, అలాగే ఎన్‌టీఆర్ నగర్ మసీదు ఆవరణలో రూ.5 లక్షలతో నిర్మించనున్న షెడ్ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని సమానంగా చూస్తోంది. ముస్లిం సోదరులకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్థానికంగా మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నాం. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వాన్ని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలి" అని కోరారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లిం మైనార్టీల అభివృద్ధికి షాదీ ఖానాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సత్తుపల్లి షాదీ ఖానా నిర్మాణానికి సింగరేణి సంస్థ సీఎం ఆర్ఎఫ్ నిధుల నుంచి రూ.1.20 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. వేంసూరు, కల్లూరు మండలాల్లోనూ ముస్లిం సోదరుల విజ్ఞప్తి మేరకు షాదీ ఖానాల నిర్మాణం, ఈద్గాకుఐదు ఎకరాల స్థలం కేటాయించడమైందని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలకు అండగా నిలిచిన ప్రభుత్వానికి రానున్న కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని, తద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తోట సుజలా రాణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, ఎండీ కమల్ పాషా, జహార్ నగర్, ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మేడారం మహా జాతరలో తప్పిపోతారనే భయం లేదిక

**భద్రాద్రి ప్రతినిధి, విశాలభారతి:**

తెలంగాణ కుంభమేళాగా పేరుపొందిన ములుగు జిల్లా మేడారం లో కొలువై ఉన్న సమ్మక్క సారలమ్మ జాతర ఈసారి అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలంగాణా సర్కార్ శతవిధాలా ప్రయత్నం చేస్తుంది. మంత్రి సీతక్క మేడారం మహా జాతర బాధ్యతను భుజాల మీద వేసుకుని మరీ పని చేస్తున్నారు. ఈసారి మేడారం జాతరలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని భావిస్తున్నారు. దీంతో మేడారం జాతర సకల హంగులతో కొత్త రూపు సంతరించుకోబోతుంది.



**మేడారం మహా జాతరకు కమాండ్ కంట్రోల్ రూమ్**

జనవరి 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహోత్సవం కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (AI) ఆధారిత వ్యవస్థలను ఉపయోగిస్తున్నారు. ఇక తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం భద్రతా ఏర్పాట్లపై సమీక్షించి, జాతరలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు.

**టీజీ క్వెస్ట్ అత్యాధునిక డ్రోన్ వ్యవస్థ**

మేడారం 2.0'లో భాగంగా మేడారం జాతరలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం, ఎవరూ తప్పిపోకుండా ప్రజలందరికీ సురక్షిత జాతర అనుభవం కలిగించేలా జాతర భద్రతను పర్యవేక్షించేందుకు 'టీజీక్వెస్ట్' అనే అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఈ వ్యవస్థ ద్వారా 30 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన అటవీ ప్రాంతం, జంపన్నవాగు, రద్దీ రోడ్లపై ఈ డ్రోన్లు నిరంతరం నిఘా ఉంటాయి.

**13 వేల మంది పోలీస్ సిబ్బంది సాంకేతిక నిఘాలో విధులు**

అవి మాత్రమే కాకుండా హీలియం బెలూన్లకు అమర్చిన పాన్‌టిల్ట్‌జూమ్ కెమెరాలు ఎత్తు నుంచి రద్దీని విశ్లేషిస్తాయి. తొక్కిసలాట జరిగే అవకాశమున్న ప్రాంతాలను ముందే పసిగట్టి అధికారులను అప్రమత్తం చేస్తాయి. దాదాపు 13 వేల మంది పోలీసు సిబ్బంది ఈ టెక్నాలజీ సర్వైలెన్స్‌లో విధులు నిర్వహించనున్నారు. మేడారం జాతరలో చాలా పెద్ద సంఖ్యలో జనాలు వస్తారు కాబట్టి ఎక్కువ శాతం తప్పిపోయే అవకాశం ఉంటుంది.

**జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్**

దాదాపు ఈసారి మూడు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న క్రమంలో జాతరకు వచ్చే భక్తులు ఎవరూ తప్పిపోకుండా చర్యలను చేపడుతున్నారు. గత జాతరలో దాదాపు 30 వేల మంది వరకు తప్పిపోయిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి 'జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్' వ్యవస్థను తీసుకు వస్తున్నారు. వొడాఫోన్‌ఐడియా సహకారంతో ఈ విధానం అందుబాటులో ఉంటుంది.

**క్యూఆర్ కోడ్ గల జియో ట్యాగ్‌లతో తప్పిపోకుండా చర్యలు**

పస్రా, తాడ్వాయి మార్గాల్లోని కౌంటర్లలో వృద్ధులు, పిల్లల వివరాలను నమోదు చేసి వారికి క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్‌లను కడతారు. దీంతో వారు ఎవరైనా తప్పిపోయినా ఈ ట్యాగ్ ను స్కాన్ చేయటం ద్వారా వారి పూర్తి వివరాలు తెలుస్తాయి. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ఇప్పుడు మేడారంలో అమలు చేయటానికి అధికారులు రంగం సిద్ధం చేశారు.

**శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలు**

తెలుగు, ఇంగ్లీష్‌తో పాటు హిందీ, తమిళ భాషల్లోనూ వివరాల నమోదుకు అవకాశం కల్పించారు. జాతరలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలు పనిచేస్తున్నాయి. పాత నేరస్థుల గుర్తింపునకు ఆసుపత్రి ప్రాంగణాలు, పార్కింగ్ స్థలాల వద్ద 'ఫేస్ రికగ్నిషన్' సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. అనుమానాస్పద వస్తువులను గుర్తించే రియల్‌టైమ్ అలర్ట్ సిస్టమ్‌ను కూడా సిద్ధం చేశారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమం కాదు ఒక ఉద్యమం

- ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి
- ఫ్యూచర్ సిటీ కమిషనర్ రేట్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు
- ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్‌లు హాజరు




**మొయినాబాద్, విశాలభారతి:**

ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ లోగల జేపీఎల్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం "అరైవ్ అలైవ్" రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అరైవ్ అలైవ్ అనేది కార్యక్రమం కాదని ఒక ఉద్యమంమని ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ప్రపంచంలో రోడ్డు ప్రమాదాలు భారతదేశంలోని ఎక్కువగా ఉన్నాయని, దేశంలో ప్రతి ఏటా సుమారు 5లక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో తెలంగాణ టాప్ 10లో ఉండడం బాధాకరమని, రోజుకు 22 మంది చనిపోతున్నారని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు గల వారు చనిపోతున్నారని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల వల్ల అధిక మంది మృతి చెందుతున్నారని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. మన ప్రాణాలను మనమే కాపాడుకోవాలని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్క వాహనదారుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. చట్టానికి విరుద్ధంగా వెళితే చట్టం కఠిన చర్యలు తీసుకుంటుందని, తెలిపారు. అలాగే ప్రయాణికులు ప్రమాదానికి గురవ్వకుండా తను వెయ్యి హెల్మెట్లను ఉచితంగా అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏసీపీ కిషన్, రాజేంద్రనగర్ ఆర్టీఏ అధికారిని సాయి కృష్ణవేణి, ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్, మెహదీపట్నం డిపో మేనేజర్ కృష్ణమూర్తి, మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి, ఎస్సైలు, ఏసైలు, పోలీసు సిబ్బంది, అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, ఆటో డ్రైవర్లు, యజమానులు, వివిధ సంస్థల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాల ఆమోదం అమలుపై వీడియో కాన్ఫరెన్స్



**మహబూబాబాద్, విశాలభారతి:**

న్యూఢిల్లీలోని నీతి అయోగ్ కార్యాలయం నుండి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం (ఆస్పిరేషనల్ బ్లాక్) ఆకాంక్షిత మండలాల జిల్లాల కలెక్టర్లతో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల ఆమోదం అమలుపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు, కలెక్టరేట్లోని ఎన్ఐసి సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల ఆకాంక్షిత మండలాలు (ఆస్పిరేషనల్ బ్లాక్) అభివృద్ధికి ఎంపిక అయిన కేంద్రాలను గుర్తించి నిధులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు, జిల్లాలోని గంగారం మండలం ఆకాంక్షిత మండలాలలో దేశంలోనే 2024, డిసెంబర్ మాసంలో డెల్టా ర్యాంకింగ్ లో దేశంలోనే ప్రథమ స్థానం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపిక కాబడినదని, అందులో భాగంగానే మండల పరిధిలో హెల్త్ ,ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై అభివృద్ధి దిశగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన సూచించారు, గంగారం మండల పరిధిలోని ప్రజల సౌకర్యార్థం నూతన అంగన్వాడి భవన నిర్మాణం, ఇప్ప పువ్వు లడ్డు తయారీ కేంద్రం, క్షేత్రస్థాయిలో ఆరోగ్య పరిరక్షణ సామర్థ్యం పెంచడం కోసం అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను చేరుకోవాలని కోరారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్ హల్కే, జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత, ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్, సిడిపిఓ శిరీష, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్‌కు ఎన్నికైన జి డీ అర్ కళాశాల విద్యార్థి



**చట్టం, భైంసా :**

భైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి ఏ తృతీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న ఐండ్ల లక్ష్మారెడ్డి, గ్రామం దేగాం, ఇటీవల సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ గా ఎంపికై కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పవన్ కుమార్ పాండే మాట్లాడుతూ, "ఐండ్ల లక్ష్మారెడ్డి సాధించిన ఈ విజయం మిగతా విద్యార్థులకు ఆదర్శం. వారు కూడా కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, తల్లిదండ్రులకు సహాయ సహకారాలు అందిస్తూ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ జే.భీమారావు, యు .రవికుమార్, డాక్టర్ శంకర్, అరె రాజు, డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ సంతోష్, జి. కిషన్ పాల్గొని, అనంతరం విద్యార్థికి శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త



**మహబూబాబాద్, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లాలోని దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను దివ్యాంగులకు వివిధ సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి సబిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శారీరక వైకల్యాలు కలిగినవారు, అంధులు, మానసిక దివ్యాంగుల కోసం బ్యాటరీ వీల్ చైర్లు, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్‌మెంట్‌తో కూడిన వీల్ చైర్లు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే డిగ్రీ, హయ్యర్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇందుకు గాను https://tsobmms.cgg.gov.in/ వెబ్‌సైట్‌లో తేదీ: 30.01.2026లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవసరమైన అన్ని ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకున్నవారిని జిల్లా స్థాయి ఎంపిక కమిటీ పరిశీలించి, అర్హులైన దివ్యాంగులు మరియు దివ్యాంగ విద్యార్థులను ఎంపిక చేసి జాబితాను ఉన్నత కార్యాలయాలకు పంపిస్తామని తెలిపారు. అనంతరం నియమ నిబంధనల ప్రకారం సహాయ ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయబడతాయని వెల్లడించారు. ఇతర వివరాల కోసం జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చని తెలిపారు. అదేవిధంగా 8978698912, 917726081 నంబర్లలో సంప్రదించవచ్చని ఈ సందర్భంగా అధికారి సూచించారు.

# ఏ ఒక్కడిని వదలను.. కరాటే కళ్యాణి వార్నింగ్

- బెట్టింగ్ లో లక్కీ డ్రా ద్వారా ఫార్చునర్ కారు అంటూ.. ఘరానా మోసం
- ఆదిభట్ల పోలీసులకు కంప్లైంట్ చేసిన కరాటే కళ్యాణి
- కరాటే కళ్యాణి పై ముఠా సభ్యులు దాడి



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** బెట్టింగ్ లో లక్కీ డ్రా ద్వారా ఫార్చునర్ కారు అంటూ.. ఘరానా మోసానికి పాల్పడుతున్న ఓ ముఠా బాగోతం బట్టబయలైన ఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంగరకాలన్ సమీపంలోని ఓ విల్లాలో బెట్టింగ్ యాప్ నిర్వాహకులు బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సినీ నటి కరాటే కళ్యాణి ఈ నెల 14న కాస ప్రవీణ్, సిద్ధమోని నరేందర్ అనే వ్యక్తులపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని తెలిపారు. కాగా టీటీడీ దేవాలయం, బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో రూ.199, 299 లకే ఫార్చునర్ కార్ వస్తుందని లక్కీ డ్రా తీస్తున్నామని బెట్టింగ్ యాప్ లు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న కాసు ప్రవీణ్, నరేందర్ మంగళవారం డ్రా తీస్తామని చెప్పారని, పంజాగుట్ట పోలీసులతో, తమ బంధువులతో ఆమె కలిసి బెట్టింగ్ యాప్ ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అడ్డుకోవడానికి వెళ్ళింది. ఈ క్రమంలో ముఠా సభ్యులు ఉద్దేశపూర్వకంగా తమ బంధువులపై దాడి చేశారని తెలిపారు. ఈ విషయంపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని ఆమె తెలిపారు. బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆమె కోరారు. బెట్టింగ్ నిర్వహించే నిర్వాకుల అందరిపై పోలీసులు చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనను పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# 50 ఆకులు తునికాకు కట్టకు రూ. 6 చెల్లించాలి

- కాంట్రాక్టర్లకు సముచితమైన రేట్లకు టెండర్లను కేటాయించాలి
- సకాలంలో ప్రూనింగ్ పనులు చేపట్టాలి
- 50 తునికాకు కట్టకు రూ.6 చెల్లించాలి
- సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ డిమాండ్
- తునికాకు సేకరణకు ముందే పెండింగ్ బోనస్ చెల్లించాలి
- ఆదివాసీల జీవనాధారమైన తునికాకు రంగానికి న్యాయమైన రేట్లు ఖరారు

**మహబూబాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026 సీజన్లో తునికాకు సేకరణకు కాంట్రాక్టర్లను ఆహ్వానించి టెండర్లు వేసి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ (యంయల్) న్యూడెమోక్రసీ అశోక్ డిమాండ్ చేశారు. 50 ఆకులతో కూడిన కట్టకు రూ.6 ప్రభుత్వ ధరగా నిర్ణయించాలన్నారు. కొన్నేండ్లుగా పెండింగులో వున్న బోనస్ ను ఆకు సేకరణకు ముందే ఆదివాసులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు కూలీలకు రావాల్సిన బోనస్ డబ్బుల చెల్లింపులలో అవకతవకలు, అవినీతి, అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయి. వీటిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తునికాకు రేటును పెంచడం ద్వారా కూలీలు ఆకు టార్గెట్ను పూర్తిచేయడంతో పాటు, కూలీలకు ప్రభుత్వానికి, కాంట్రాక్టర్లకు ఆదాయం పెరుగుతుందన్నారు. బహుళ ఆదాయలకు అవకాశం వున్న తునికాకు సేకరణకు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. తునికాకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ (యంయల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ కోరుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆదివాసీలు, గిరిజనులు పేద ప్రజలు తునికాకు సేకరణపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయం తర్వాత రెండవ ఆదాయం తునికాకు సేకరణే. తెలంగాణ రాష్ట్రంలో 249 యూనిట్లు వున్నాయి. ఆకు కొరతగా ఏర్పడుతున్న నేటి పరిస్థితుల్లో తునికాకు కోతకు సంబంధించిన అన్ని పనులకు కూలీరేట్లు, ఉల్టా, పల్టా రేట్లు, కల్లెదార్లు, గిర్దావర్ల జీతాలు, లోడింగ్ అన్ లోడింగ్ వంటి అన్ని రకాల పనులకు, స్త్రీపురుషులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి: శ్రమకు తగ్గట్లుగా ప్రభుత్వమే రేట్లు పెంచాలి, అమలు చేయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ (యంయల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.



CPI (M-L) NEW DEMOCRACY
సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ
Telangana State Committee

CP Bhavan, 2-1-716 (B-34), (F-1), Vidyanagar Railway Station Raod, Vidyanagar, Hyderabad - 500044.

State Secretary
Ashok

Dt. 20-01-2026

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 ఆకుల తునికాకు కట్టకు రూ. 6/- చెల్లించాలి.
కాంట్రాక్టర్లకు సముచితమైన రేట్లకు టెండర్లను కేటాయించాలి.
సకాలంలో ప్రూనింగ్ పనులు చేపట్టాలి.

సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కా॥ అశోక్ డిమాండ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026 సీజన్‌లో తునికాకు సేకరణకు కాంట్రాక్టర్లను ఆహ్వానించి టెండర్లు వేసి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ అశోక్ డిమాండ్ చేశారు.

50 ఆకులతో కూడిన కట్టకు రూ. 6 /- ప్రభుత్వ ధరగా నిర్ణయించాలన్నారు. కొన్నేండ్లుగా పెండింగులో వున్న బోనస్‌ను ఆకుసేకరణకు ముందే ఆదివాసులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు కూలీలకు రావాల్సిన బోనస్ డబ్బుల చెల్లింపులలో అవకతవకలు, అవినీతి, అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయి. వీటిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తునికాకు రేటును పెంచడం ద్వారా కూలీలు ఆకు టార్గెట్‌ను పూర్తిచేయడంతో పాటు, కూలీలకు ప్రభుత్వానికి, కాంట్రాక్టర్లకు ఆదాయం పెరుగుతుందన్నారు. బహుళ ఆదాయలకు అవకాశం వున్న తునికాకు సేకరణకు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. తునికాకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ప్రాణాలు కోల్పోయిన వారికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆదివాసీలు, గిరిజనులు పేద ప్రజలు తునికాకు సేకరణపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయం తర్వాత రెండవ ఆదాయం తునికాకు సేకరణే. తెలంగాణ రాష్ట్రంలో 249 యూనిట్లు వున్నాయి. ఆకు కొరతగా ఏర్పడుతున్న నేటి పరిస్థితుల్లో తునికాకు కోతకు సంబంధించిన అన్ని పనులకు కూలీరేట్లు, ఉల్టా, పల్టా రేట్లు, కల్లెదార్లు, గిర్దావర్ల జీతాలు, లోడింగ్ అన్ లోడింగ్ వంటి అన్ని రకాల పనులకు, స్త్రీ-పురుషులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి: శ్రమకు తగ్గట్లుగా ప్రభుత్వమే రేట్లు పెంచాలి, అమలు చేయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

అశోక్
కార్యదర్శి
సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ
తెలంగాణ రాష్ట్ర కమిటీ



# ఓ వైపు వెడ్డింగ్ రూమర్స్..
# మరోవైపు 'కొత్త ప్రారంభం'

తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది మృణాళ్ ఠాకూర్. ఈ మరాఠీ ముద్దుగుమ్మ లైనప్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలున్నాయి. కాగా ఈ బ్యూటీ ధనుష్‌తో క్లోజ్‌గా కనిపిస్తుందని.. ఇద్దరూ ఫిబ్రవరి 14న పెళ్లిపీటలెక్కేందుకు రెడీ అవుతున్నారంటూ పుకార్లు షికారు చేశాయి. అయితే అలాంటిదేమీ లేదని అవన్నీ వట్టి పుకార్లేనని మృణాళ్ ఠాకూర్ సన్నిహితవర్గాలు వెల్లడించాయి.ఇదిలా ఉంటే అందరి దృష్టిని ఈ టాపిక్ నుంచి మళ్లిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఆసక్తికర అప్‌డేట్ షేర్ చేసింది మృణాళ్ ఠాకూర్. కొత్త సంవత్సరం, కొత్త స్క్రిప్ట్, కొత్త ప్రారంభం.. అంటూ ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చింది. తాను హైదరాబాద్‌లో ఉన్నానని చెబుతూ.. కొత్త తెలుగు సినిమా కోసం పనిచేస్తున్నట్టు హింట్ ఇచ్చింది. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం అట్లీ-అల్లు అర్జున్ సినిమా AA22లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ గురించే హింట్ ఇచ్చిందంటూ నెట్టింట చర్చ నడుస్తుంది. అయితే కొత్త ప్రాజెక్టు అనే సరికి మృణాళ్ ఠాకూర్ చేస్తున్న సినిమా ఇదేనా.. లేదంటూ పూర్తిగా కొత్త సినిమానా..? అంటూ డిస్కషన్స్ కూడా నడుస్తున్నాయి. ఈ భామ ఇంతకు ఏ సినిమా కోసం హైదరాబాద్‌కు వచ్చిందనేది సస్పెన్స్ నెలకొంది. కాగా మృణాళ్ ఠాకూర్, సిద్దార్థ్ చతుర్వేదితో కలిసి నటిస్తోన్న దో దివానే షెహర్ మే సినిమా ఫిబ్రవరి 20న విడుదల కానుంది. అడివిశేష్‌తో చేస్తున్న డెకాయిట్ మార్చి 19న విడుదల కానుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.